
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!



# గురుకృప

సనాతనము - శాశ్వతము

గురుపూర్ణిమ సంచిక

మహాత్మా!

అక్షరాలదెంత అదృష్టం మిమ్ము అర్చించుకుంటూనే ఉన్నాయి...

పదాల పరవశం ఎలా చెప్పగలం, మీ పావన నామం తలుస్తూ...

వాక్యాలు మాత్రం ఇంకా తమ జిహ్వ తీరలేదని చిన్నబుచ్చుకున్నాయి.

కవనాలదే నిజమైన కైవల్యం, మీ వైభవాన్ని వర్ణించుకుని.

శీర్షికలన్నీ మురిసిపోయాయి, మీ కీర్తి పతాకను తామే మోసామని.

ఈ రజతోత్సవం.. మాకందరకు కావాలి మీ దీవెనల మహోత్సవం...

www gurukrupa.info | +91 83672 00045



## మన లక్ష్యాన్ని చేరడానికి పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోతుందా?

గురుబంధువు : గురువుగారూ! 'సద్గ్రంథాలు చదువు' అని బాబా చెప్పారని ఒక చోట వస్తుంది. అదే విధంగా రేగేతో, పుస్తకాలలో ఏముంది? అందరూ అందులో బ్రహ్మం ఉందని అనుకుంటారు అని అన్నారని కూడా వస్తుంది కదా! ఆ రెండింటినీ కో-రిలేట్ చేసుకోవడం ఎలాగండీ?


గురువుగారు : పుస్తకాల్లోనే అంతా ఉంది అనుకునేవాడికి, పుస్తకాల నాలెడ్జ్ ఉండేవాడికి, "పుస్తకాల్లో ఏముందిరా? బ్రహ్మం కాదు, భ్రమ" అన్నారు. అట్లా కాకుండా, బాబా పట్ల మన అవగాహన పెంచుకోవాలంటే సద్గ్రంథాలు చదువుకోవాలి. ఇది, అంతవరకే దాని యొక్క పర్పస్. పుస్తకాలు పరమార్థం కాదు, ఒక సాధనంలాంటివి. సాధనంలాగా ఉపయోగపెట్టుకుంటే మంచిది, లేకపోతే అవే నిన్ను భ్రమలో పడేస్తాయి అన్నారు.

గురుబంధువు : 'సద్గ్రంథాలలో లేనివి బాబా పరంగానే ఉండాలా సార్? లేకపోతే ఏవైనా... ఎట్లా ఐడెంటిటీ చేస్తాము, ఏది 'సద్గ్రంథం అని?

గురువుగారు : బాబాపట్ల మన అవగాహన పెంచేటువంటిది ఏదైనా సద్గ్రంథమే. చదివేటపుడు మనకు అర్థమైపోతుంది. పెంచుతుందా లేదా క్లాష్ క్రియేట్ చేస్తుందా అని. క్లాష్ క్రియేట్ చేస్తుంటే తీసి అవతల పారేయండి. అది ఎంత గొప్పవాళ్ళు వ్రాసినా కావచ్చు. ఎంతదైనా కావచ్చు. మనకు కాదది. మెడికల్ షాపులో ఎన్నో మందులున్నాయి. మనకేం జబ్బో అది తీసుకోవాలి తప్పితే, వాడికెవడికో బ్రహ్మాండంగా జబ్బు తగ్గిపోయింది, బ్యూటీఫుల్ మెడిసిన్ అని వేసుకుంటే, ఏమవుతుంది? పుస్తకం తప్పు కాదది, మందు తప్పు కాదు, ఆ జబ్బు ఉండేవాడికి అది మంచిది. నీకు కాదు. నీ జబ్బుకి మందు 'బాబా' కాబట్టి ఆ మందు వేసుకుంటావు.

గురుబంధువు : ఒక్కోసారి భయమేస్తుంది సార్! అంటే ఇవన్నీ చదివితే... ఇప్పటికే మనకు కాన్సెప్ట్ చాలా ఉన్నాయి. ఇవన్నీ చదివితే ఇంకెన్ని కాన్సెప్ట్స్ ఎక్యుములేట్ చేసుకుంటామోనని...

గురువుగారు : అందుకనే ఎక్కువ కాన్సెప్ట్స్ ఎక్యుములేట్ చేసుకొని, కన్ఫ్యూజ్ కావద్దు. నీకు అనుకూలంగా ఉండేటువంటిది చేసుకో. నిజంగా ఒక్క పుస్తకం పట్టుకొని, దాంట్లో ఎంతో ఆలోచించి తెలుసుకోవచ్చు. అంతమాత్రంచేత ఇవే చదవాలి, అవి చదవకూడదు అనేటువంటిది కూడా తప్పు. Always be open. But while reading itself we know whether these concepts are coming in clash with this. This is our goal. This is our purpose and all these things that we do should push us towards our goal. అది తెలుసుకొని, దానిలో discrimination ఉండాలి. లేకపోతే indiscriminate study అవుతుంది. ఇందాక నేను చెప్పినట్లుగా మనకు కాని మెడిసిన్ వేసుకున్నట్లు అవుతుంది.



గురుబంధువు : ఇంకొకటి కూడా అవుతుంది సార్, అందులో అక్కడ అనుకరించడానికి కూడా ప్రయత్నిస్తున్నాము. అంటే ఇది చదువుతున్నామనుకోండి. బాబా పరంగా ఇది కావాలి, అది కావాలి అని, ఆ విధంగా రిలేట్ చేసుకోవడానికి ప్రయత్నిస్తూ కూడా చదువుతుంటాం సార్. అంటే కొంతమంది లాంగ్ వీకెండ్ సత్సంగంలో, మామూలు సత్సంగంలో... ఆ ఆర్టికల్ ఇక్కడ చదివాను, ఇది బాగుంది అని చదవడం మొదలు పెడతారు.

గురువుగారు : ఏముందయ్యా? రిలేట్ చేసుకుంటే తప్పేమీ లేదు. మనస్సులో రిలేట్ చేసుకోలేకపోతేనే తప్పు. రిలేట్ చేసుకుంటే ఏమీ తప్పు లేదు. మనకు ఏది మంచి సద్గ్రంథం అనంటే-మన సద్గురువుకు మనల్ని దగ్గర చేసేటువంటిది ఏదైనా సద్గ్రంథమే. మన సద్గురువుకు దూరం చేసేటువంటిది ఏదైనా సరే దుర్గంధమే. ఆ దుర్గంధానికి ముక్కులు మూసుకోవాలి, ఈ దుర్గంధానికి కళ్ళు మూసుకోవాలి. అంతే.

## జీవితంలో కష్టాలెదురైనా మనం ఆనందంగా ఉండటం సాధ్యమేనా?

స్విమ్మింగ్‌పూల్‌లో ఒక చిన్న పలక పట్టుకొని, మనం సరదాగా ఆడుతూ ఎంజాయ్ చేసేదానికి, ఈత రాకుండా నదిలో మునిగిపోయి, ఏదో ఒక దుంగ పట్టుకునే దానికి ఎంత తేడా ఉంది? అంతే తేడా.

ఇద్దరూ దుంగలే పట్టుకున్నారు. ఇద్దరూ నీళ్ళలోనే ఉన్నారు. వీడికి, వాడికీ ఎంత తేడా ఉందో చూడండి. మనం అట్లా ఉండాలి. స్విమ్మింగ్‌పూల్‌లో ఉన్నట్లు దుంగ పట్టుకుంటాం, ఈత కొడతాం, చుట్టూ నీళ్ళుంటాయి, ఒక్కసారి ముక్కులోనికి పోతాయి. అన్నీ ఉంటాయి. ఉండనివ్వు. It's an enjoyment నీళ్ళలోకి పోతాం. అహ్హహ్హ.. అంటాం, బయటకు వస్తాం. ఎందుకంటే అక్కడ స్విమ్మింగ్‌పూల్‌లో ఇంక ఏమో అయిపోతామని భయం లేదు.

బాబా దగ్గరకు వచ్చిన తరువాత మనం సముద్రంలో నుండి స్విమ్మింగ్‌పూల్‌కి వచ్చాం. అది గుర్తు పెట్టుకోండి, అంతే. హ్యాపీగా ఎంజాయ్ చేద్దాం. మనకు నీళ్ళే వద్దనుకోవాల్సిన అవసరం లేదు. నీళ్ళుంటాయి, ప్రాబ్లెమ్స్ ఉంటాయి. జాబ్ ఉంటుంది, ఇళ్ళుంటాయి. వాకిళ్ళుంటాయి. అన్నీ ఉంటాయి. **Happily enjoy.**

- సాయిపథం, శిరిడీ.



అందరూ శ్రమచేసి చెరువులను త్రవ్వుతుంటే – 'సిరి' గల ఊరిపెద్దలు ఎంతో బాధ్యతగా శ్రామికులకు మంచినీటిని, ఆహారాన్ని ఏర్పాటు చేసేవారు. అందరూ కలసి చిన్న చిన్న పల్లెల నుండి పట్టణాల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకునేవారు. ఆ పండుగ వాతావరణాన్ని ఆస్వాదించడానికి ఆ రోజుల్లో మనమూ ఉంటే బాగుండేదేమో! ఈ క్రమంలో మరో విశేషం ఏమంటే భగవన్నామ స్మరణతో ఈ కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. భక్తి తోడైన తటాకాలు, నీరు సద్బుద్దుల నొసగడం సహజమే కదా! ఇదిగో మరో సృజనాత్మకమైన ఈ పిలుపు స్వామివారి సమాజ మేలుకొలుపు. ధనం ఆశించకుండానే పత్రికలు 'గురు'వారంనాడు ప్రకటనను ప్రచురించేవి. మూడు అంశాలు ఈ ప్రకటనలలో ప్రాధాన్యతను సంతరించుకునేవి. ఒకటి – కాఫీ, టీల స్థానంలో గోధుమ, అన్నం జావలను, మజ్జిగను స్వీకరించడంలోని ఉపయోగాన్ని తెలియచెప్పడం, ఆరోగ్యంతో పాటు ఖర్చులను ఎలా తగ్గించుకోవచ్చు అనేది తెలియచెప్పడం. రెండు – విద్యార్థినీ, విద్యార్థులు చలనచిత్రాలను కాకుండా వైజ్ఞానిక డాక్యుమెంటరీలను చూసేలా ప్రోత్సహించడం, మూడు – ప్రజల అవసరం మేరకు సాధారణమైన, ఖర్చు తక్కువైన దుస్తులను, వస్త్రధారణను ఎంచుకొమ్మని అభ్యర్థించడం. ఇందుకు సంపన్నులైన వారు అడుగు ముందుకు వేసి ఆచరిస్తూ, ఆదర్శంగా నిలవడం. ఈనాడు సాయిపథంలోనూ ఈ అడుగులు చూడవచ్చు.

సాధారణ మనిషి సంపన్నుడిగా మారడం సులభమేమీ కాదు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాలి. అలానే సంపన్నుడైన వ్యక్తి, అతని కుటుంబం సాధారణంగా జీవిస్తే అది ఆదర్శ జీవన విధానమవుతుంది. పాశ్చాత్య నాగరికత ఎంతో విలాసంగా ఎలా జీవించాలో ఆవిష్కరిస్తూ మరింతగా వస్తు వ్యామోహంలో కూరుకుపోతే, తక్కువ వనరులతో ఎంత ఆనందంగా జీవించవచ్చో భారత ఆధ్యాత్మిక జీవన విధానం దృష్టి సారించింది కొన్ని వందల సంవత్సరాలుగా. ఇప్పుడు అది తారుమారయి మనమూ వస్తు సంపదలో తృప్తిని వెతుక్కుంటూ 'ఆనంద' జీవన విధానాన్ని తృణీకరిస్తున్నామన్నది గమనించుకోవచ్చు. గతిశీల మార్గం జగద్గురు మార్గం... ప్రగతిశీలపథం... సద్గురుచంద్రుల విధానం. మనం చేయవలసిందల్లా గురువును 'గుర్తించడమే'. మనకు 'సద్గురువున్నారని గుర్తుంచుకోవడమే'. వారు జీవించి చూపిన మార్గంలో అడుగులు తడబడుతున్నా, తప్పుటడుగులు కాకుండా చూసుకుంటూ ఆ పదముద్రల వెంట పయనించడమే. ఇది తరింపుకు చోటు. అలసత్వానికి పోతే అది జాతికి చేటు... వారి పూర్ణానుగ్రహంతోనే మనం ఈ భవసాగరాన్ని భవ్యసాగరంగా దాటు... **సద్గురు చరణం శరణం... శరద్గురు చరణం శరణం.. శుభం భవతు...** **– గురుకృప**

**ప్రతి విషయంలో కళాత్మకత ఉట్టి పడుతూ ఉండాలి.**




సంపుటి : 25
సంచిక : 3

జూలై 13
2022



గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

– శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



4 పథగామి – గురుకృప
6 STEERING... CARING... – సుష్మావెంకట్, చెన్నై
11 పూజ్యశ్రీబాబూజీ సత్సంగ భాషణం – సాయిపథం, శిరిడీ.
29 గురుకృపాలహరి – గురుకృప

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు

GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



## పథగామి

**గురుదర్శనము :** గురుదర్శనం అంటే కేవలం గురువును బాహ్యంగా చూడటమే అని సరిపోబెట్టుకునే పని లేదు. సద్గురువు అనబడేవారు కేవలం శరీరానికి, కాలానికి పరిమితమైన వారు కారు. వారి నిరంతరత్వాన్ని అనుభూతికి తెచ్చుకోవడమంటే భగవంతుని నిరంతరత్వంతో రమించడమే. అభేదమైంది ఒకటి ఉందని, సమర్పణతో దానియందు ఉన్నపుడు ఆ అనంతత్వపు అనుభూతి అందుతుందని సుస్పష్టంగా రుజువులనదగిన వాటితో సహా నిర్ధారించేదే గురుదర్శనం.

సద్గురు దర్శనము అత్యంత మహిమోపేతమైనది. వారి చూపుల నుండి జాలువారే అవ్యాజ ప్రేమ అంతరంతరాలలో చెలరేగే జీవితపు పెనుగాడ్పుల నుండి సేదదీరుస్తుంది. మనల్ని మెలిపెట్టి ఊపిరాడనీయని బలీయమైన మోహబంధాలు కాస్త సడలి ఆ దివ్యస్పందన రుచి తెలుస్తుంది. మనను మనం సక్రమంగా అర్థం చేసుకొని సమస్త ప్రకృతితో ఎలా సమన్వయంగా మెలగాలో మేలుకొలుపై అందిస్తుంది. సద్గురుని సన్నిధిన పరివేష్టించిన సత్యప్రభావం, దైవీయమైన తేజస్సు, నిగూఢమైన ప్రశాంతతా, నిర్భీతి అనుభవించిన వారికే తెలుస్తుంది. అలా చూచినపుడు భౌతిక రూపానికి ఉన్న ప్రాధాన్యత స్పష్టమవుతుంది. ఇంద్రియ నిగ్రహులై శరీరపు పరిమితులను, ప్రకృతి పరిమితులను వారు అప్రయత్నంగా అధిగమించడం, తద్వారా వారి సన్నిధి చేసే మహాద్భుతాలను కళ్ళారా చూచినపుడు కలిగే ఆనందం, పరమోత్సాహం వారి చూపులోని కరుణా, వారి మాటకున్న శక్తి ఆ సాన్నిధ్యంలో విరియించే దివ్యజ్ఞానమూ, మానవ స్వభావాలను రూపుమాపి వారనుగ్రహించే ఆధ్యాత్మిక స్వేచ్ఛ స్వయంగా అనుభవించవలసిందే కాని మాటలకు అందేది కాదు. అక్కడ మన అర్హతలతో పని లేదు. మంచిచెడులతో పని లేదు, మిడిమిడి జ్ఞానంతో పనిలేదు. అలా ఆ దివ్య ప్రేమ మనలను తడిపేస్తూ ఉండగా అంతరంతరాలలో ఏదో అలౌకికమైన హాయి ('**హాయి**' అంటేనే 'సాయి' కదా) కూరుకుంటుంది. ఆనందపు ఊట ఊరుతుంది. గురుసన్నిధిలోని పవిత్రత, దివ్యతను వెదజల్లే ఆ ఆనందతత్త్వం, లక్ష్యం, గమ్యం పట్ల వారికి గల సమగ్ర అవగాహన, పరహితము, సమదర్శనము. కాలాతీత జ్ఞానము, త్రికాలజ్ఞత, సర్వజ్ఞత శిష్యులను ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. శిష్యుడు తనలోని చైతన్యాన్ని బయట సద్రూపంగా దర్శించి పరవశుడౌతాడు.

**స్వస్వరూప దర్శనమివ్వుమో సాయి :** అలా స్వస్వరూపం పట్ల ఎరుకకు సహాయకారిగా గురువుంటారు. లేకుంటే మనం మనని అహంకారపూరితంగా చూసుకోవటం జరుగుతుంది తప్ప భగవద్వ్యాపికగా





## గురుకృపాలహరి

"గురువిన గులమానాగువ తనకా దొరేయదన్న ముకుతి" – "గురువుకు దాసునివి కాకుండా ముక్తి లభించదన్నా" అంటారు శ్రీపురందరదాసు. సద్గురువుకు శరణాగతి చెందడంలో ప్రాముఖ్యతను శ్రీరామ, శ్రీకృష్ణుల వంటి అవతార పురుషుల నుండి నవవైతాళికుల వరకు అందరూ చెపుతూనే వచ్చారు.

గురువంటే సమగ్ర, సంపూర్ణ స్వరూపం. ఎన్నటికీ మారని 'సత్యాన్ని' – కాలానుగుణంగా రూపుదిద్దుకునే 'ధర్మాన్ని' రెంటినీ సమన్వయం చేస్తూ మానవజీవితాలలో కళ్యాణ కాంతులను నింపడానికి అవనికి వేంచేస్తున్న భగవంతుడే గురువు. వారి కార్యం ఏదో ఒక కాలానికి, ఒక అంశానికి పరిమితం కాక – జీవిత గమనంలో ఎదురయ్యే ప్రతీ ప్రశ్నకు సమాధానంగా, ప్రతీ జీవికి వెలుగు మార్గంగా విలసిల్లుతుంది. ఒక్కోసారి వారు చూపించే త్రోవ సనాతనధర్మం నుండి విడివడినట్లుగా అన్పించవచ్చు. పాశ్చాత్యులతో మాట్లాడటం, వారిని కూడా భగవదన్వేషణవైపుగా అడుగులు వేయించడం, పరమాచార్య స్వామివారి కాలంలో ఎంతో వైభవంగా జరిగింది. ఎందరికో ఆ అన్వేషణాపథంలోని రుచి తెలిసింది. జగద్గురు చంద్రుల సమగ్రమైన, విస్తారమైన అవగాహనను దర్శించినపుడు మనకు అవగతమవుతుంది వారు అవతారపురుషులని. వారి దివ్య చరితను దర్శించే విజ్ఞతను ప్రసాదించిన మా గురుచంద్రులు పూజ్యశ్రీబాబూజీగారి చరణాలను ఆశ్రయించిన వేళ స్పష్టంగా అవగతమవుతుంది వారు అవతార వరిష్ఠులని. పరమాచార్యుల పదముద్రల వైపు పయనిద్దామా... ఇక...

మనకు ఈనాడు అత్యావశ్యకమైన మరో మహత్తర ఘట్టాన్ని, విషయాన్ని గమనిద్దాం. పరమాచార్యస్వామివారిని పరిపూర్ణావతారునిగా ఎందుకు ఆరాధిస్తారో మనకు అవగతమవుతుంది. ప్రాచీన వేదముల నుండి 'క్రికెట్'లోని మెళకువల వరకు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండటం ఎలా సాధ్యం? అది శ్రీవారికే సాధ్యం. ఆలోచించేది కాదు – ఆచరించేది ధర్మం. అదే వారు తెలియచెప్పిన మర్మం. 1952వ సం॥లో పంచాయతన పూజలోని ఆంతర్యాన్ని తెలియచెప్పిన స్వామివారు– ఆస్తికజనులు పూర్తి చేయవలసిన 'పూర్తధర్మము'–చెరువుల, తటాకముల అభివృద్ధి గురించిన ప్రాధాన్యతను వివరించారు. ప్రకృతి అనుగ్రహ ప్రసాదం 'వర్షం' – దానిని ఒడిసి పట్టుకుని భూమితల్లిని సస్యశ్యామలం చేసుకోవడం మన ప్రాథమిక 'కర్తవ్యం'. స్వామివారి మాటతో ప్రజలు ప్రతీ ఊరిలోనూ పట్టారు శ్రమైక సౌందర్యపు బాట. ఒక్కొక్కఊరిలో ఒక ప్రాంతాన్ని గుర్తించి



ఉండాలి. ఎదుటివాడికి అసలు తెలియనే తెలియకూడదు. దీనినే ఏసుక్రీస్తు చెప్పారు. పెళ్ళికూతురు పెళ్ళికొడుకుని ఎట్లాగైతే శోభనం గదిలో రహస్యంగా కలుస్తుందో... అట్లాగే ఈ హృదయం అనేటువంటి శోభనపు గదిలో భక్తుడు భగవంతుణ్ణి కలవాలి రహస్యంగా!! అది పబ్లిక్‌గా చేసే వ్యవహారం కాదు. దాని వల్ల మనలో ఏమవుతుంది? డంబాచారం పెరుగుతుంది. **మనం సాయిభక్తులుగా ఉండాలి అనేదానికంటే కూడా సాయిభక్తుడిగా గుర్తింపు పొందాలనే ప్రయత్నం ఎక్కువవుతుంది. ఇక అంతే, ఈ గుర్తింపు కోసం తపన పడిపోతుంటాడు, సాయిభక్తుడని ప్రపంచమంతా ఒప్పుకుంటుంది. జగత్తంతా ఒప్పుకుంటుంది.**

**ఒక్క బాబా మాత్రం ఒప్పుకోరు. 'సారీ', ఒప్పుకోవలసింది ఆయన. ప్రపంచమంతా ఒప్పుకోకపోయినా మనకు బాధలేదు.** కాబట్టి మొట్టమొదట ఆ విషయంలో జాగ్రత్తపడాలి. **డంబాచారం పనికిరాదు. మనం ఇట్లా చేసుకుంటూ పోయినట్లయితే, మన జీవితమంతా మన లైఫ్ అంతా కూడానూ సాయి ధ్యానమే అవుతుంది. సాయి ఉపాసనే అవుతుంది. (సాయి ఊసే, సాయి ధ్యాసే లేదు లేదిక వేరే బాట – శ్రీబాబూజీ)** దీంట్లో కానిదేదీ ఉండదు. మనమేమీ వదులుకోవాల్సిన అవసరం లేదు. వదులుకోమని బాబా ఏమీ చెప్పనూ లేదు. ఇంత దానితోనే తృప్తిపడండి, అంత దానితోనే తృప్తిపడండి అని ఆయనేమీ చెప్పలేదు. **"నువ్వు అడిగినవన్నీ నేను ఇస్తూనే ఉంటాను" అన్నారు.**

*– సాయిపథం, శిరిడీ.*

## శీఘ్రమేవ సిద్ధిరస్తు

స్వధర్మాన్ని ఎన్నడూ విస్మరించరాదు. సేవాభావాన్ని ఎన్నడూ విడువరాదు. మనది కానిదాని గురించి ఆలోచించి, మనస్సున దుఃఖాన్ని, ద్వేషాన్ని పెంచుకోరాదు. మానవ ప్రయత్నంలో అలసత్వాన్ని వదిలించుకోవాలి. సంఘపరంగా బాధ్యతలను నిర్వర్తిస్తూ, ఆధ్యాత్మిక జీవనం గడపడానికి ఉన్ముఖులమై ఉండాలి. మైత్రీతత్వాన్ని అలవరచుకోవాలి. దయాగుణం, దానబుద్ధి కలిగి ఉండాలి. ఇతరుల పరోక్షంలో ఎవ్వరినీ విమర్శించడం తగదు. సత్సంగాలలో అవకాశం మేరకు పాల్గొనాలి. జీవితాన్ని కాలక్షేపంగా సాగించవలదు. వాదోపవాదాలలోనికి దిగి విలువైన శక్తిని, కాలాన్ని వ్యర్థ పుచ్చరాదు. కోరి కష్టాలను తెచ్చుకోవడం, అనవసరంగా అన్ని విషయాలలో, అందరి పనులలో జోక్యం చేసికోరాదు. యోగం పేరిట బంధుమిత్రులను దూరం చేసుకోరాదు. విముఖత కన్నా సఖ్యత మిన్న అని, అట్లే వ్యతిరేకత కన్నా, సానుకూలత ముఖ్యమని మనకు గుర్తుండాలి. ఏహ్యాభావన, చిన్నచూపు, ఆక్షేపణ, నిందించుట, ఆత్మస్తుతి, దూషించుట, ఇతరుల మనస్సును నొప్పించుట మొదలగువాటికి తావీయరాదు. సదాచారము, సద్వినియోగము, సద్బుద్ధి, సమర్థతలతో మన దినచర్య ముడిపడి ఉండాలి. శ్రద్ధ, భక్తి, కర్మ, జ్ఞాన యోగపరమైన జీవన విధానమే మనకు ప్రధానమై ఉండాలి. మనం ఆచరించే ప్రయత్నంలోనే సంస్కరింపబడుతుంటాం. లేకపోతే ఉన్నచోటనే ఆగిపోతాం! ఎన్నాళ్ళైనా ఇలాగే ఉందామనుకుంటే, అదీ మన ఇష్టమే! మనకింకా ఎన్నో జన్మలుంటాయి గనుక వచ్చే జన్మలలో బెటర్‌లక్ అనుకుంటే సరే సరి! **శీఘ్రమేవ సిద్ధిరస్తు!**

*- సంకలనం : గురుకృప*

**ప్రతి పనిలో చైతన్యం (బాబా) ఉట్టి పడుతుండాలి.**





దర్శించడం జరగదు. ఎంతో సాధన చేసి భౌతికంగా ఎంతో రాపిడిపడితే కాని అనుగ్రహింపబడని జ్ఞానము, పరివర్తన గురువు నుండి అలవోకగా సాధకునిలో వచ్చి చేరుతాయి. మనస్సు దానంతటదే అప్పటివరకు ఎపుడూ అనుభవించని తన్మయశాంతిని అనుభవిస్తుంది. ప్రకృతిపరంగా ఎంతోకాలం పట్టేది, లేదు జన్మలు గడిస్తే కాని అనుభవానికి అందిరాని సత్యత, పవిత్రత వారి సంకల్పమాత్రంతో మనలో సిద్ధిస్తుంది. వారి రక్షణలో ఎన్నో జీవితకాలాల ఫలం త్వరితగతిన పంచబడుతుంది. మహామహిమోపేతమైన ఆ దివ్య ప్రభావం మనుషులనే కాదు, రాతిని, చెట్టును, పుట్టను ఇదీ అదీ అని లేక సమస్త జీవజాలానికి శ్రేయస్సు పంచుతుంది. వారి ద్వారా నూతనతేజము సృష్టిలో పరివేష్టితమై తరువాత తరువాత ఎన్నో చక్కని మార్పులు, చేర్పులు ఇక్కడ చోటు చేసుకుంటాయి.

గురువు నిస్వార్థత, సమత్వప్రభ మామూలుగా మనుషులలో దొరకనివి. అందుకే వారిని నడయాడే దైవాలుగా కీర్తించడముంటుంది. ధ్యానించడముంటుంది. భగవానుని ప్రతినిధిగా ఉంటూ అందరి శ్రేయస్సుకు అకుంఠితదీక్షతో తపిస్తారు. వారి ప్రజ్ఞలన్నీ సృష్టికి ధారపోస్తారు. సమర్పణ మార్గంలో ఉన్న సమదర్శనాన్ని మన గమనికకు అందిస్తారు. **గమ్యాన్ని చేరిన సద్గురువుకు శిష్యునికి దారి చూపటం తేలిక.** ఎందరి తపోమూలాలో పంచుకున్నదీ మానవజాతి. జీవరక్షణకు దైవమే గురువై కాలానుగుణంగా అవతరిస్తుంటుంది. మనం గురువు కోసం అంతరంగాన్ని ఖాళీ చేసి ఉంచుతున్నపుడు అందులో దైవం ప్రతిఫలించడం సహజమే కదా! గురు పరిరక్షణలో అహానికి తావు అట్టే ఉండదు. ఒకవేళ అహంతో గురువు వద్దకు చేరినా వారి దర్శన, స్పర్శలతో అహం తన స్వభావాన్ని మార్చుకొని విశ్వాసంగా రూపుదిద్దుకుంటుంది. ఇది అంచెలంచెలుగా సాగుతుంది. శరణాగతి వలనే విశ్వాసం ఉదయిస్తుంది తప్ప అహంకార పూరితంగా ఉంటూ నేను విశ్వాసిని అనడానికి ఆధారం లేదు.

అహానికి విరుగుడుగా శరణాగతి, తత్ఫలితంగా విశ్వాసమూ జనిస్తాయి. విశ్వాసం ఎంత గొప్పదంటే మనం దేనినైనా పూర్ణంగా విశ్వసించినపుడు మనం దేనిని విశ్వసించామో దానితో మనని సమం చేయగలదు. మనను దానంతగా మలచగలదు. దానితో మనను ఏకం చేయగలదు. అంతటి అభేదాన్ని సాధించిపెట్టే ఏకైకాస్త్రమే సమర్పణ. **"విచక్షణతో కూడిన విశ్వాసం వలన సత్యానికి దగ్గర అవుతాము".** మనమీద మనకు విశ్వాసం ఉండటం వేరు, భగవత్ తత్త్వంపట్ల ఉండటం వేరు. ఆ తేడాను గమనించుకుంటే నిజమైన విశ్వాసఫలం అందుతుంది. గురుసమర్పణ యందు వినయం భాగమై ఉంటుంది. మన తెలివికి, శాస్త్రాలకు, అనుభవాలకు, లాజిక్కుల కందనిదేదో అక్కడ

**శ్రీ గురుని చరణములు సదా శరణములైయున్నవి.**



అఖండంగా వెలగడం గమనించి మనస్సు వినయవంతమై చరిస్తుంది. దానితో మనలనావరించిన అజ్ఞానం స్పష్టపడుతుంది. అప్పటివరకు మన నడవడిక ఎలా ఉన్నా, ఎవరికీ సమాధానం చెప్పాలని తోచదు. మన లాజిక్‌మీద, జ్ఞానం మీద నమ్మకం చాలా బలంగా ఉంటుంది. గురువుగారికి, లేదూ అంతరంగానికి నేను జవాబు దారిని అని ఎప్పుడనిపిస్తుందంటే మనం అహాన్ని పక్కన పెట్టేట్టుగా అంతర్గత స్పందన తీవ్రమై జ్వలించినపుడే. మన లోపలి అహాన్ని గురుప్రేమ అనే సమ్మెట దెబ్బ బీటలు కొట్టి సరిచేస్తుంది. ఒక్కొక్కటిగా లోపాలను సరిపరచి శాశ్వత సత్యంవైపుకు మరల్చేది గురువు. ఇంకొకటేమంటే మన అహంకారానికి బానిసై లక్ష్యం లేకుండా అది చెప్పినట్లు కోతిలా ఆడేకంటే ఒక సద్గురువును ఆశ్రయించి వారిపట్ల అణకువగా ఉంటే తప్పేంటి అనే వివేకతను అందించేదీ వారే.

మనలో నిజమైన గురుదర్శన ఫలం ఎపుడంటే సమదర్శనం జరిగినపుడే, మా గురువే గొప్ప అని చెప్పి మూర్ఖంగా ఉండటం కాక, అందరిలో అనవరతమూ గురుతత్వాన్ని ఆరాధించడమే సమదర్శనం. గురువులో నిజంగా దైవాన్ని దర్శించి, వికాసాన్ని అందుకున్న వారికి సమత్వం ప్రాప్తిస్తుంది.

**'గురే' గురువు అంటారు శ్రీరమణులు :**

"గురువు పట్ల గురి కుదరడం కూడా గుర్వానుగ్రహమే అంటారు. మనకు **గురువు** పట్ల **గురి** కుదిరేట్లు చేసేవి ఏవి అన్న దానికి సమాధానమా అన్నట్లుగా సద్గ్రంథాలలో దైవతేజము మనకు లభించు విధానాలు అనేకములు. "గ్రహించువారి సామర్థ్యము, వినయసంపన్నత, విద్యాబుద్ధులు, క్రమతి అనుసరించి విధానములు మారుచుండును" అన్నారు. ఈ వాక్యాన్ని శ్రద్ధగా ఆరాధన చేస్తే మనకు 'గురువు' – 'గురి', 'సాధన'లకు ఆధారం తెలుస్తుంది. గురుకృప ఒక్కటే చాలదు దానికి శిష్యుని శ్రద్ధ, సహనము, బుద్ధి, వినయము, సామర్థ్యం తోడవ్వాలి. అపుడవి విశ్వాసముగా పరిణమిస్తాయి. ఇవేమి లేకుండా విశ్వాసంగా ఉండటం కుదరదు. తనను తాను విశ్వసించనివాడు విశ్వాసి కాలేడు. తన నమ్మికను నమ్మాలంటే ముందర తనపట్ల విశ్వాసముండాలి. విశ్వాసం పెంపొందేందుకు సామర్థ్యం కావాలి. సామర్థ్యం కావలెనంటే శ్రద్ధ, ఆ శ్రద్ధ మనలో హెచ్చవ్వాలి అంటే అధ్యయనమో, శుశ్రూషో చేయాలి. అవి చేయాలంటే అందుకు తగిన విద్యావినయము, అందుకు తగిన సంకల్పబలమూ ఇలా ఇవన్నీ గొలుసుకట్టుగా ఉంటాయి. అపుడే **'గురి'** అనేది రూపుదిద్దుకుంటుంది.





మొట్టమొదట ఆయనకే ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇవ్వాలి. దానికి అవకాశం లేదు మనకు, ఇందాక నేను చెప్పినట్లుగా చేసినట్లయితే అసలు ఆయన్ను చూడకుండా పోయే ప్రశ్నే లేదు. కానీ దానికి **రోజూ మనం ఒక నియమమైన వేళల్లో కూర్చొని బాబాని స్మరణ చేయడం, ఇందాక నేను చెప్పినట్టుగా షోడశోపచార పూజ చేయడం అనేటువంటిది** దీనికి దోహదం చేస్తుంది. ఎందుకని? ఈ రకమైన గుర్తింపు రావాలంటే మనసు మీద అదుపు ఉండాలి. మన మనసు మనం చెప్పిన మాట వినాలి. ఈ అదుపు లేకపోతే మనం ఊరికినే అనుకుంటాంగానీ ఈ భావనలేమీ చెయ్యము. ఇవన్నీ దేనికి ఉపయోగపడతాయి అనంటే... ఏమయ్యా, ఐదు నిమిషాలు కూర్చొని నా జీవితంలో నేను బాబా ధ్యానం చేసుకోనిదెప్పుడు? బాబా ధ్యానం చేసుకోకూడదా? అంటే, నేను నడుస్తున్నా బాబా ప్రదక్షిణలే అని చెప్పి, నేను చెప్పినవంతా దేనికి ఉపయోగ పెట్టుకుంటామంటే, ఆ ఐదు నిమిషాలు కూర్చోకుండా ఉండటానికి ఒక ఎత్తు క్రింద తయారవుతాయి... మనకు ఆ సెన్సిటివిటీ లేకపోతే.

మనం ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి. మనల్ని మనం మోసం చేసుకోవడం కాదు. మన ధ్యానంగాని, మన ఆధ్యాత్మికతగాని, మన సాధనగాని... మనకు, బాబాకు మాత్రమే తెలియాలి. ప్రపంచానికి తెలియాల్సిన అవసరం లేదు. దీనికి మన శాస్త్రం ఏం చెప్పిందంటే మనం సాధన ఎంత రహస్యంగా చెయ్యాలి అని అంటే, **"గోప్యతే మాతృజారసమానవత్"** తల్లి ఎప్పుడైనా వ్యభిచరించినట్లయితే ఆమె బిడ్డ ఎప్పటికైనా, ఎంత సన్నిహితమైన ప్రాణ స్నేహితుడికైనా చెప్తాడా ఆ విషయాన్ని గురించి?

ఎంత రహస్యంగా పెడతాడు దాన్ని! మనం చేసేటువంటి సాధనా అంత రహస్యంగా పెట్టుకోవాలి. ఇప్పుడు ఇక్కడ కూర్చొన్న వాళ్ళందరూ సాయిభక్తులు కనుక ఇక్కడ మనం కూర్చొని, కళ్ళు మూసుకొని ధ్యానం చేసుకోవచ్చు. పుణ్యక్షేత్రాల్లో కూర్చొని ధ్యానం చేసుకోవచ్చు. అక్కడ అందరూ అటువంటి వాళ్ళే ఉంటారు గనుక. అంతే తప్పితే పదిమంది ఉండేటప్పుడు ఆఫీసులో కూర్చోవడం, అక్కడ అగరవత్తులు అవన్నీ పెట్టుకోవడం, లేకపోతే పూజలు పెట్టుకోవడం... వ్యాపారం కోసం పోయినప్పుడు మనమంతా ఆర్భాటం చేసుకోవడం... అబ్బా, ఎంత సాయిభక్తుడురా అసలు అని పదిమంది అనుకోవాలని ఉంటుంది. ఎవరైనా గుర్తించకపోతే బాధేస్తూ ఉంటుంది మనకు. ఇంత ఇదిగా ఉంటే గుర్తించడేమిటి అని. ఇక వాడు గుర్తించలేదు కనుక వీడు చెప్పుకుంటుంటాడు. నేను ఎంత సాయిభక్తుడిని అని. ఎదుటివాడికి... అసలు వీడు సాధకుడేనా, సాయిభక్తుడేనా అన్నట్టుగా ఉండాలి. చూసే దానికి వీడు ఎప్పుడూ ధ్యానం చేసినట్లు కనిపించడే, వీడి మోహం అన్నట్టుగా



ప్రసాదం మనలోకి పోయినందువల్ల మనలో ఉండే ఆలోచనలన్నీ కూడానూ మంచి ఆలోచనలు, బాబాకు సంబంధించిన ఆలోచనలే వస్తాయి. ఎందుకని? మనకు ఆలోచనలు తెచ్చేటువంటిది, ఆలోచనలు ఇచ్చేటువంటిది ఏమిటనంటే ఆహారమే! ఆహారం సరిగ్గా ఉంటే ఆలోచనలు సరిగ్గా ఉంటాయి. కాబట్టి బాబా ప్రసాదమే తింటున్నట్లయితే పవిత్రమైన ఆలోచనలు మనలో రావడం మొదలవుతాయి. బాబాకు సంబంధించిన ఆలోచనలే వస్తాయి. మనలో ఉండే బలహీనతలన్నీ కూడానూ మాసిపోతాయి. ఇట్లా మనం చేసే ప్రతి పని కూడా బాబా యొక్క సేవ క్రిందనే మనం మలచుకోవడంలో ఉంటుంది. ఇప్పుడు నేను చెప్పేవి ఊరికినే ఉదాహరణలు మాత్రమే. ఎవరికి వారు వారి వ్యక్తిత్వానికి అనుగుణంగా దీన్ని ఎన్ని రకాలుగా వీలైతే అన్ని రకాలుగా మలచుకోవచ్చు.

మనం ఉద్యోగం చేస్తూ ఉన్నాం. మన కోసం చేస్తున్నాం అనుకోకండి. అన్ని జీవుల్లోనూ ఉండేటువంటి బాబాకి మనం ఇవన్నీ చెయ్యాలి. నేను సాధన చేసుకోవాలి. నేను బాబాని పొందాలి. నేను తినడం అనేటువంటి రూపంలో రోజూ బాబాకి భిక్ష చేసి నైవేద్యం పెట్టాలి... ఈ ప్రాణి రూపంలో కూడా ఆయనేగా తింటున్నారు! కాబట్టి బాబాకి నైవేద్యం పెట్టడానికి భిక్ష చేయడంలాగా ఊహించండి. మనం చేసే ఉద్యోగమూ, వ్యాపారం కూడా! ఇక మనం చేసే ఉద్యోగం-ఉద్యోగం కాకుండా పోతుంది. బాబా సేవ అవుతుంది. అప్పుడు సాధనలోనే జీవితం భాగమవుతుంది. ఇక మనం దేన్ని గురించి ఆలోచించాల్సిన పని ఉండదు. మన గురించి ఆయన ఆలోచిస్తుంటారు. ఇక మనకు కష్టం వచ్చే ప్రశ్నే లేదు.

ఈ రకంగా నేను చెప్పిన ప్రకారంగా ఎవరైతే చేస్తారో, వాళ్ళకి కష్టం, లోటు అనేటువంటిది ఉండే ప్రశ్నే లేదసలు. అన్నీ ఇక ఆయనే చూసుకుంటుంటారు. ఆయనకి అన్నింటికంటే మనం అత్యంత ప్రీతిపాత్రులమవుతాం. ఇట్లా మన జీవితాన్ని సాధనలో భాగం చేయడానికి మనం అభ్యాసం చెయ్యాలి. ఏదో ప్రొద్దున ఒక ఐదు నిమిషాలు, సాయంత్రం ఒక ఐదు నిమిషాలు, ఆయన ఫోటోను చూసి నమస్కారం చేసుకొని, లేకపోతే వేరే ఏదైనా అర్జెంట్ పని ఉన్నట్లయితే ముందు అది చూసుకొని తర్వాత బాబా దగ్గరికి! మనం అన్నింటికంటే లీస్ట్ ఇంపార్టెన్స్ ఇచ్చేది దీనికే. మన పనుల్లో ఏమండీ, ఈ రోజు మీరు కొద్దిగా కూడా బాబా పని చేసినట్లు లేదే అనంటే, చాలా అర్జెంటు పని వచ్చిందండీ, అందుకనే మేము వెళ్ళిపోయాము అంటారు. ఇంక ఏమీ పని లేకపోతే, మన ముఖం చూసేదానికి ఎవరూ లేకపోతే, అప్పుడు లాస్ట్‌లో నీ ముఖం చూస్తాను అని చెప్పినట్లు లెక్క. అట్లా ఉండకూడదు.





సాధారణంగా చాలా కొద్దిమందిలో మాత్రమే మొదటిసారి దర్శించిన వెంటనే పూర్ణ విశ్వాసం కలుగుతుంది. వారికి గురువు గురించి వినగానే, లేదా దర్శించగానే సాక్షాత్తు దైవంగా, దైవస్వరూపంగా నమ్మిక కలుగుతుంది. ఆ నమ్మిక అదే స్థాయిలో జీవితాంతం ఉంటుంది. అంతటి నమ్మికకు కారణం ఇదమిత్థంగా తెలీదు. పైన చెప్పుకొన్నట్లుగా పూర్వజన్మల నుండి వారి మధ్య కొనసాగుతూ వస్తున్న గురుశిష్య సంబంధం కారణం కావచ్చు, లేదా వీటన్నింటిని మించిన ప్రకృతి విన్యాసం కావచ్చు. భగవత్ కృపే తన ఒకానొక వైభవాన్ని ప్రదర్శించదలచి అంతటి నమ్మికగా అందిస్తుంది. గమనిస్తే కొందరిమీద వారి వంశస్తులు, మాతాపితలు, బంధువులు అనుసరించే గురు సంప్రదాయం, అది వెలువరించే అవ్యక్త ప్రభావం బలీయంగా పనిచేసి అదే విశ్వాసంగా వీరిలో నెలకొని **'గురి'గాను, సమర్పణగాను** పరిణమిస్తుంది. ఐతే **గురి**ని కేవలం ఒక ఆచారంగా కాక సమర్పణమనే వెలుగుగా దర్శించటమనే మెలకువ గమనిస్తే, చాలా మంది క్రమశిక్షణతో పూజాదికాలు చేయటమే సమర్పణగా అనుకోవడం ఉంది. హృదయస్థం కానీ, డాంబికాలకు లోనైన తత్త్వం అందదని, అది పూర్ణ సమర్పణ కాదని తెలియటం కూడా ఒక మెట్టే. సమర్పణ అనేది అంతర్గత తత్త్వ బహిర్వికాసమే కదా! **"అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా"** అన్నారు కదా.

అలాగే చాలామందికి ఒకరిని గురువుగా స్థిరపరచుకోవడానికి చాలా కాలం పడుతుంది. ఆ సమయంలో రకరకాల కొలబద్ధలతో గురువును విశ్లేషించడానికి చూస్తారు. ఇక గురువుగారిపట్ల అసాధారణమైన గురి కుదిరిందా అది గుర్వానుగ్రహమో, దైవానుగ్రహమో అయి ఉంటుంది తప్ప, సాధకుని, శిష్యుని గొప్పతనంగా చెప్పలేము అంటారు. దైవానుగ్రహం నిజమే, సత్యమే అయితే ఆ అనుగ్రహాన్ని నిలుపుకోగలిగిన శిష్యుని విశ్వాసమూ, అతని సమర్పణ ఏ మాత్రం తిరుగులేనివి. శిష్యుడు అంతటి ఘనవిశ్వాసాన్ని తనలో పొందుపరచుకునేందుకు గురుని బద్ధుడై ఉంటాడు. కఠినమైన విపత్తుల్ని విశ్వాసమే ఊపిరిగా దాటతాడు.

చలించని శీలవంతుడై, నిర్మోహితుడై, సదా గురువునందు రమిస్తుంటాడు. ఆలోచిస్తే సహజంగా సద్గురువుకు శిష్యులందరి పట్లా ఒకే రకమైన అనుగ్రహముంటుంది. వెన్నంటి ఉండే గురువే నాకు రక్ష. నేను నిర్భీతుడిని అన్న విశ్వాసమే శిష్యుని వెలుగుబాటై నిలుస్తుంది. అందుకే గురువునాశ్రయించిన వారంతా శిష్యులు కారు. అలాగే శిష్యులు అనదగిన వారందరూ సమర్పకులు కాజాలరు. గురువుతో(లో) త్రికరణశుద్ధిగా అబేధస్థితి యందున్న శిష్యులే సమర్పకులౌతారు. కాని అన్యులు



కారు. (తండ్రికి తగ్గ బిడ్డలు కండి –శ్రీసాయి). గురువుపట్ల **'గురి'** – తనలోని దైవత్వంపట్ల **'గురే'.**

ఎంతో కొంత ఉన్నత సంస్కారాల పట్ల తెలియని ఆకర్షణ శిష్యులలో లేకుండా ఇది సాధ్యం కాదనే చెప్పాలి. అయస్కాంతం చేత ఆకర్షింపబడాలంటే వాడిలో కొంత ఇనుము లక్షణాలుండి తీరాలి కదా! చెక్కముక్కను అయస్కాంతం ఆకర్షించలేదు కదా! ఇనుముతో చెక్కముక్కలను కలిపి ఉంచినా ఇనుమే క్రమక్రమంగా అయస్కాంతం అవగలదు కాని, చెక్కముక్క కాలేదు కదా! ఇక్కడ ఒక విషయం చెప్పుకుందాము “శ్రీరామకృష్ణుల వారిని మీరు దైవాన్ని చూసారా, నాకు దైవాన్ని చూపగలరా అని వివేకానందులవారు అడగగా, ఓ! అలాగే అని అట్టి సద్దర్శనాన్ని వివేకానందునికి అనుగ్రహించారట. అటువంటిది ఇక్కడ సాధ్యమా” అని శ్రీరమణమహర్షులవారిని దర్శించటానికి వచ్చిన వారిలో ఒకరడిగారట. అందుకు శ్రీభగవానులు ఇచ్చిన సమాధానం ఎన్నో సందర్భాల్లో మనందరికీ తగింది. అదేమంటే “అడిగేవారు వివేకానందులు (అంతటివారు) కావలె కదా!”

***– సంకలనం : గురుకృప***

## STEERING... CARING... FOREVER BLESSING...

బాబా, గురుదేవులకు మనఃపూర్వకమైన సాష్టాంగ నమస్కారములు. నాకు చదువుకునే రోజుల నుండి కారు డ్రైవ్ చెయ్యాలనే కోరిక చాలా ఎక్కువగా వుండేది. ప్రత్యేకంగా అమ్మాయిలు కారు డ్రైవ్ చేస్తున్నప్పుడు చూస్తే నేను కూడా అసలు కారు కొనుక్కోగలనా, అలా సీట్‌లో కూర్చొని, కళ్ళకు మంచి కళ్ళజోడు పెట్టుకొని స్టైల్‌గా కారు డ్రైవ్ చేయగలనా అని అనుకునేదాన్ని. ఇది నాకు ఒక పెద్ద కల. కానీ నాకు సైకిల్ తొక్కడం కూడా రాదు. సైకిల్ తొక్కేటప్పుడు చిన్నప్పుడు ఒకసారి రోడ్డు మీద పడి చాలా దెబ్బలు తగిలాయి. అప్పటి నుండి సైకిల్ ఎక్కాలంటే భయం. బ్యాలెన్స్ చెయ్యటం అస్సలు వచ్చేది కాదు. అందుకే టూ వీలర్ కూడా నేర్చుకోలేకపోయాను. చాలాసార్లు ట్రై చేశాను కాని, బ్యాలెన్స్ చెయ్యటం వచ్చేది కాదు. చాలా బాధగా వుండేది. ఏ చిన్న పని చేసుకోవాలన్నా ఇంకొకరి మీద ఆధారపడవలసి వచ్చేది. చాలా గిల్టీగా వుండేది.

2003 షిరిడీలో బాబా-గురువుగార్ల సన్నిధిలో వెంకట్‌గారితో వివాహం అయ్యింది. మేము చెన్నైలో ఉంటున్నాము. ఇద్దరు పాపలు సాయిప్రేమ, సాయిశరత్ శృతి. చెన్నైలాంటి మెట్రోపాలిటన్ సిటీలో బైక్‌గానీ, కారుగానీ డ్రైవింగ్ రాదు అంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. బైక్ నేర్చుకోవడానికి





ఊహించి, నోట్లో నీళ్ళూరుతాయి తలచుకుంటేనే! మనం నైవేద్యం పెట్టేది ఏమిటనంటే. మనం రుచిని ఊహిస్తామే. రుచిని గురించి మనసులో ఊహ వస్తుందే. ఆ **'ఊహ'** భాగమే భగవంతుడు తీసుకొనేది. **మనం ఏ పదార్థాన్ని చూసినా సరే, ముందు ఆ రుచిని ఊహించకుండా ఉండగలగాలి. అప్పుడే మనం నైవేద్యం సరిగ్గా పెట్టినట్లు.** అలా సాధన చేసి మనసు మీద అద్భుతమైన అదుపు ఉండేటువంటి వాళ్ళు పూజారులుగా ఉండాలి కనుక, అటువంటి వాళ్ళకి ఆ భావం కలగదు కనుక వాళ్ళు మాత్రమే నైవేద్యం పెట్టి ఆ తర్వాత ప్రసాదంగా అందరికీ పంచడం అనేటువంటి ఆచారం మనకు ఆలయాల్లో వచ్చింది.

మనం కూడా రోజూ ఇది బాబా ప్రసాదం, ఇది బాబా తినాలి, మనం ముందుగానే రుచిని ఊహించకూడదు, అనే భావంతో మనం ప్రతి పదార్థాన్ని చూసినట్లయితే ముందు మన జిహ్వా మీద మనకు కంట్రోల్ వస్తుంది. రెండు-మనం పెట్టింది నిజంగా అప్పుడు బాబాకు అందుతుంది. చేసుకుంటూ... చేసుకుంటూ... చేసుకుంటూ పోగా నిజంగా బాబాకు అందడం అనేది మనకు అభ్యాసమవుతుంది. మనకు అభ్యాసమైందా లేదా చూసుకునేదానికి గీటురాయి ఇదే! ఏ పదార్థాన్ని తలచుకొన్నా, ఏ పదార్థాన్ని గురించి విన్నా, ఏ పదార్థాన్ని చూసినా సరే-ఒక రాయిని చూసినట్లో, రప్పను చూసినట్లో ఉండాలి. రాయిని చూస్తే రాయి రుచిని ఊహిస్తామా మన మనసులో? ఈ లోపల అసలు దాని రుచి మీదకే పోకూడదు. ఆ ఆలోచనే రాకూడదు. అప్పుడు బాబా దగ్గరకు తీసుకెళ్ళి నైవేద్యం పెడితే, ఆ తర్వాత దాని రుచి మన మనసుకి రావాలి. **ఇది అభ్యాసం చేస్తూ, చేస్తూ పోగా, భగవంతుడికి నైవేద్యం పెట్టినటువంటి పదార్థాన్ని చూస్తేనే మనకు దాని రుచి జ్ఞాపకం వస్తుంది.** కొంతకాలం పోయిన తర్వాత రుచి జ్ఞాపకం వచ్చిందనంటే, ఇది నైవేద్యం పెట్టిన పదార్థమనే అని అనిపించాలి. రుచి మనకు జ్ఞాపకం రాగానే ఇక ఎంగిలైపోయింది. ఇక ఆయనకు నైవేద్యం పెట్టాల్సిన అవసరంలేదు.

భౌతికంగా మనం రుచి చూడాల్సిన అవసరంలేదు. మానసికంగా ప్రతి పదార్థాన్నీ మనం రుచి చూసేస్తున్నాం. ఆ రకంగా ప్రతి పదార్థాన్నీ ఎంగిలి చేస్తున్నాము. దాన్ని బాబాకు పెట్టడం ఎంతవరకు సముచితం? కాబట్టి ముందు అది కూడా పోవాలి. దాని యొక్క రుచిని మనసు ఊహించకుండా ఉండేటువంటి స్థితి మనకు రావాలి. దీనికి ఇందాక నేను చెప్పినటువంటిది, **ఏది తిన్నా ఏది చూసినా సరే-ఇది బాబా యొక్క ప్రసాదం అని మనసులో అనుకోవడంతో మనం తిన్న ప్రతి ఒక్కటీ బాబా ప్రసాదమే అవుతుంది.** బాబాకి రోజు మనం భిక్ష పెట్టినటువంటి ఫలితమూ వస్తుంది. బాబా



రోజూ మనింటికి బాబాని పిలిచి, ఆయనకి సేవచేసి... ఆయనకు భిక్ష పెట్టినటువంటి పుణ్యం మనకు వస్తుంది. ఆయనతో ఋణానుబంధం పెరుగుతుంది. రోజూ ఆయన మనింటికి వచ్చి భిక్ష చేస్తున్నప్పుడు, మనకెంత ఋణానుబంధం పెరుగుతుంది? **బాయజాబాయి ఇంటికి రోజూ ఆయన భిక్షకు వచ్చేవారు. ఆయన ఆమెనుగాని, తాత్యాకోతేనుగానీ ఎట్లా చూసుకున్నారు? ఎప్పుడో రెండు రొట్టెలు పెట్టిన దానికి, ఆయన తర్వాత రోజుల్లో రోజూ 35 రూపాయలు ఇచ్చారు. లక్షాధికారులు కోటీశ్వరులూ అయినారు.** ఎందుకని? బాబాకు ఒక ప్రిన్సిపుల్ ఉంది. **"నాకెవరైనా సరే ఒక్క రూపాయి ఇస్తే, నేను తిరిగి వారికి పది రూపాయలు ఇవ్వాలి"** అని. ఆయన చేసిన ప్రతిజ్ఞ అది. ఇక మనం రోజూ భిక్షగానీ పెట్టినట్లయితే అంతకు పదింతలు, మనకు దేనికీ లోటుండకుండా ఆయన జరుపుతుంటారు. ఇదిగాక మనం చేసేటువంటిది ప్రతి ఒక్కటి కూడానూ ఆయనకే, ఆయన యొక్క ప్రసాదమే. ఆ సత్యాన్ని గుర్తించి మనంగానీ చేసుకుంటూపోతే, ఆ భావన చేసినట్లయితే మన జీవితమంతా సాధనే అవుతుంది. **మనం అన్నం తింటే, అన్నం తినని వాళ్ళమవుతున్నాం. తినీ తిననీ వాళ్ళమవుతున్నాం. మనం తినేటువంటిది అన్నం కాదు-ఆయన ప్రసాదం.** మనం స్నానం చేయడం కాదు-బాబాకు అభిషేకమే చేస్తున్నాం. మనం నడవటంలేదు-ఆయనకి ప్రదక్షిణం చేస్తున్నాం. మనం మాట్లాడటం లేదు-బాబా సన్నిధిలో ఆ రూపంలో ఉండేటువంటి సాయితో మనం ఉపాసన చేస్తున్నాం. సాన్నిధ్యంలో ఉంటున్నాం. ఆ రూపంలో ఈ రకంగా మనతో మాట్లాడుతున్నారు అనే భావన చేస్తున్నాం. దాంట్లో సాధన కానిది ఏమైంది?

ఈ నైవేద్యం సరిగ్గా పెట్టినట్లు ఎట్లా లెక్కంటే. మనం మామూలుగా ఆలయాల్లో చూస్తూ ఉంటాం. ముందు ఎవరో ఒక పూజారి అన్నం తయారు చేస్తాడు. ఆ బాలభోగమో, లేకపోతే మహానైవేద్యమో ఏదో ఒకటి. దానికి పెద్ద మూత ఒకటి వేస్తారు. అది తీసుకొచ్చి విగ్రహం ముందు పెడతారు. కర్టెన్ ఒకటి వేస్తారు. నైవేద్యం పెట్టిన తర్వాత తీస్తారు. అసలు ఏంటి ఈ రోజు ప్రసాదం అనేటువంటిది అప్పటిదాకా ఎవరికీ అర్థం కాదు. ఎవరూ చూడకూడదు. ఎవరి దృష్టీ దాని మీద పడకూడదు. అది అర్థరహితంగా పెట్టిన ఆచారం కాదు. ఎందుకనంటే శాస్త్రం ఏం చెప్పిందంటే, మహాత్ములు ఏం చెప్పారంటే, మనం ఒక పదార్థాన్ని చూసినప్పుడు, ఆ పదార్థం యొక్క రుచిని మనం ఊహిస్తాం. చూడాల్సిన అవసరంలేదు, విన్నా చాలు. ఊరగాయ అనే పేరు చెప్పామనుకోండి. లేకపోతే ఫలానా పచ్చడి అని పేరు చెప్పామనుకోండి, వెంటనే ఆ పచ్చడి యొక్క రుచిని మనసు





మళ్ళీ ట్రై చేసాను. కానీ ధైర్యం లేక బ్యాలెన్స్ చెయ్యటం రాలేదు.

గురువుగారి దయవల్ల మేము 2011లో కారు కొనుక్కున్నాము. అప్పటికి కూడా కారు డ్రైవ్ చెయ్యాలని చాలా కోరికగా ఉండేది. కానీ సైకిల్ కూడా రాని నాకు కారు డ్రైవింగ్ ఎట్లా వస్తుంది. రోడ్డు సెన్స్ కూడా అస్సలు తెలియదు. నాకు ఎడమ, కుడివైపు కూడా కన్ఫ్యూజ్‌గా ఉంటుంది. సిగ్నల్స్ సెన్స్, రోడ్డు రూల్స్ ఏమీ తెలియదు. దారులను గుర్తుపట్టి జ్ఞాపకం వుంచుకోవడం కూడా రాదు. జనరల్ రూట్ సెన్స్ కూడా లేదు. పిల్లలు కూడా నాకు ఏ డ్రైవింగ్ రాదని బాధపడేవారు. అది చూసి నాకు ఎట్లాగైనా నేర్చుకోవాలనిపించేది. కారు కొత్తగా కొనుక్కున్నాము. కారు డ్రైవ్ చేసేటప్పుడు చిన్న తప్పు చేసినా ప్రమాదాలు జరుగుతాయి, ప్రాణాలకు ఏమైనా హాని జరగవచ్చు అనే భయం వుండేది ఒక ప్రక్క, కానీ ఎట్లాగైనా డ్రైవ్ చెయ్యాలనే కోరిక ఇంకో ప్రక్క.

గురువుగారు ఎటువంటి అసాధ్యాన్నైనా సాధ్యం చెయ్యగలరని నా జీవితంలో ఆయన ప్రసాదించిన ఎన్నో అనుభవాలు ఎరుక పరుస్తున్నాయి. గురువుగారికి నమస్కారం చేసుకొని డ్రైవింగ్ కోర్సు మొదలుపెట్టాను. నా మొదటిక్లాసు గురువుగారి ఇంటి వెనకాల బీచ్‌రోడ్డులో మొదలైంది. నాకు చాలా చాలా సంతోషంగా అనిపించింది. ఆయన సాన్నిధ్యంలో మొదలుపెట్టినట్టు అనిపించింది. చాలా సంతోషంగా ఆయనకు నమస్కారం చేసుకొని మొదలుపెట్టాను. డ్రైవింగ్ క్లాసులు అన్నీ పూర్తి చేశాను. డ్రైవింగ్ టెస్టులో మొదటిసారి పాస్ అవ్వలేకపోయాను. గురువుగారికి నమస్కారం చేసుకొని రెండవసారి మళ్ళీ అప్లై చేసాను. అప్పుడు లైసెన్సు వచ్చింది. కానీ మా కారులో కూర్చుని డ్రైవ్ చెయ్యాలంటే నాకు అస్సలు ధైర్యం వుండేది కాదు. ఒకేసారి ట్రాఫిక్ చూసుకుంటూ,సైడ్ మిర్రర్, ఫ్రంట్ మిర్రర్ గమనించుకుంటూ, యాక్సలరేటర్, బ్రేక్‌ని, గేర్‌ని చూసుకుంటూ డ్రైవ్ చెయ్యాలంటే చాలా చాలా కష్టంగా అనిపించేది. అందుకని మళ్ళీ మా కారు మీద ఇంకొన్ని క్లాసులు తీసుకున్నాను. ఈ క్లాసులు తీసుకుంటూనే ఎవ్వరి సహాయం లేకుండా కారు డ్రైవ్ చెయ్యాలని ప్రయత్నించాను. వెంకట్‌గారు మాత్రం ప్రక్క సీటులో కూర్చుని వుండేవారు. నేను చిన్న తప్పు చేసినా బాగా టెన్షన్ పడేవారు. అది చూసి నేను చాలా నిరాశ పడేదాన్ని. అస్సలు నేను కారు డ్రైవ్ చెయ్యగలననే నమ్మకం వుండేది కాదు.

ఒకరోజు గురువుగారికి నమస్కారం చేసుకుంటుంటే, డ్రైవింగ్ ప్రక్క సీటులో గురువుగారి ఫోటో పెట్టుకొని డ్రైవింగ్‌కి వెళదాము అనిపించింది నాకు. అలాగే గురువుగారి ఫోటో పెట్టుకొని గురువుగారు



కూర్చున్నట్టుగా ఫీల్ అవుతూ డ్రైవింగ్‌కి వెళ్ళేదాన్ని. అంతే ఆ క్షణం నుంచి భయం అనేదే లేదు. గురువుగారు ఉన్నారు ఇంక నాకెటువంటి ఆపద రాదు అని నాకు ఎంతో ధైర్యంగా ఉండేది. చాలా సంతోషంగా డ్రైవ్ చేసేదాన్ని. డ్రైవింగ్‌ని ఎంజాయ్ చేసేదాన్ని. గురువుగారు నా ప్రక్కన కూర్చొని నాకు డ్రైవింగ్ బాగా నేర్పించి, నేను దాన్ని ఆనందంగా ఆస్వాదించే గొప్ప వరాన్ని ఇచ్చారనిపించింది. ఇప్పుడు పిల్లల పనులు, నా పనులు హాయిగా ఆనందంగా కారులో వెళ్ళి చేసుకోగలుగుతున్నాను. కేవలం గురువుగారి దయతోనే ఇది సాధ్యమైంది. ఇది గురువుగారు నాకు ప్రసాదించిన అపురూపమైన, అసమానమైన, అద్భుతమైన అనుభవం. బాబా-గురుదేవులకు మనస్ఫూర్తిగా సాష్టాంగ నమస్కారములు చేసుకుంటూ.. **- సుష్మావెంకట్, చెన్నై**

## మనస్సుకు అధిపతి చంద్రుడు- మా జీవితాధిపతి శరశ్చంద్రుడు



చంద్రమా మానసో జాతః -
భగవంతుని మనస్సు నుండి చంద్రుడు ఉద్భవించాడని,
అట్టి చంద్రుని వల్లనే మనిషి మనస్సు ఏర్పడిందని
వేదోక్తంగా చెప్పారు మన పూర్వీకులు.
అంతేకాదు శరత్కాలంలో ప్రభవించే చంద్రుని
పరిపూర్ణచంద్రునిగా, పదహారు కళలకు అధిపతిగా
శుద్ధతకు, స్పష్టతకు, స్వచ్ఛతకు మారుపేరుగా వర్ణిస్తుంది దేవీ భాగవతం...
మా జీవితాలలో చీకట్లను తొలగించిన
శరత్కాల పూర్ణచంద్రులు మా గురుదేవులు...
ఈర్ష్య, అసూయలను ఎలా జయించాలో తెలిపి,
అంతరాలు లేకుండా అంతటా నిండిన
సాయిని ఎలా దర్శించాలో ఆచరించి చూపి,
'ఆనందమే' జీవిత పరమార్థమని,
స్పష్టమైన, స్వచ్ఛమైన సాయిపథాన్ని మాకు ప్రసాదించి ఆశీర్వదించారు...

-గురుకృప





**నా తలనైనా ఇస్తాను"** అన్నారు. దాన్ని మాత్రం ఆయన నొక్కి మరీ చెప్పేవారు **నైవేద్యం** అనే దాని గురించి, ఎందుకని? మన ఆలోచనలో మనకెక్కువ బలహీనత ఉండేటువంటిది. మనసుకి బలహీనత ఏమిటనంటే తిండి గురించే ఎందుకని? మనల్ని నిలబెట్టేటువంటిది ఆహారం కనుక. ఆహారానికి సంబంధించినటువంటి ఆలోచనలు మనకు ఎక్కువ వస్తుంటాయి. ఇది తింటే బాగుండును, అది తింటే బాగుండును అని. అందుకనే వేమన అన్నారు **"జిహ్వా రుచులచేత జీవుండు చెడునయా"** అని. మనం మామూలుగా జిహ్వాను జయించడం చాలా తేలికనుకుంటాం. కానీ ఆలోచిస్తే మాత్రం అది అంత తేలిక కాదు. మనం మంచినీళ్ళు త్రాగుతున్నా, ఏమి తింటున్నా సరే, ఒక్కసారి ఇది బాబాకి నైవేద్యం పెడుతున్నాం. ఇది ఆయన యొక్క ప్రసాదం, ఆయన యొక్క ఉచ్ఛిష్టం అని అనుకొని తినేసేయడం. **అప్పుడు మనం తినే ప్రతి ఒక్కటి కూడానూ ఆయన ప్రసాదమే అవుతుంది.** బాబాకు కొన్నే పెట్టొచ్చునా? కొన్ని పెట్టకూడదేమోనే?... కొంతమంది మాంసాహారం తినేవాళ్ళు ఉంటారు. వాళ్ళకి మాంసాహారం బాబాకు పెట్టొచ్చునో... పెట్టకూడదో అనేటువంటి అనుమానం రావచ్చు. ఆ అనుమానానికి ఆస్కారమే లేదు. మనం ఏమి తింటున్నా సరే, అది ఆయనకి పెట్టడమే! అన్ని జీవుల్లోనూ ఉండి తినేటువంటిది ఆయనే కాబట్టి ఆ ఆలోచనకి మనకు అవకాశం లేదు. మంచినీళ్ళు త్రాగుతున్నా సరే, దానికి పెద్ద ఫోజు ఇవ్వాల్సిన అవసరంలేదు... మంచినీళ్ళు గ్లాసులో అక్కడ పెట్టుకొని, ఒకసారి కళ్ళు మూసుకొని నిటారుగా కూర్చొని, ఏదో ఒక మంత్రం చదివి. **"అమృతమస్తు... అమృతోపస్మరణమితి స్వాహా"** అనుకొని, దానికి ఇవన్నీ చేయాల్సిన అవసరం లేదు. గ్లాసు చేతికి తీసుకుంటుండగానే మన మనసులో ఒక భావన వచ్చేస్తుంది. **ఇది బాబా తీర్థం, ఇది బాబా యొక్క పాదతీర్థం** అనుకుంటూ గ్లాసు ఇక్కడ నుంచి నోటి దగ్గర కొచ్చేటప్పటికి భావన అయిపోతుంది. చూసేటువంటివాడికి ఏమీ అర్థం కాదు. మనమసలు నైవేద్యం పెట్టాము అనే విషయం కూడా అర్థం కాకూడదు. భోంచేస్తున్నాము, నీళ్ళు తీసుకొని వచ్చి ఇట్లా పోసి, ఇట్లా తీసి, ఈ తంతంతా చేయాల్సిన అవసరమేమీ లేదు. తంతే మిగులుతుంది మనకు. మనసులో ఆ భావం **"ఇది బాబా ప్రసాదం, బాబా పెడితే నేను తింటున్నాను"**. **"అందరికీ అన్నీ ఇచ్చేవాణ్ణి నేనే"** అని అన్నారాయన. ఈ రోజున ఈ రూపంలో నాకు అన్నం పెట్టారాయన. ఇది ఆయన ప్రసాదం. ఆయన యొక్క ఉచ్ఛిష్టం. ఆయన తినగా మిగిలినటువంటి ఉచ్ఛిష్టం అనే భావంతో తింటాం. **భావం ఎక్కడైతే ఉందో అక్కడ ఫలితమూ ఉంటుంది.**

ఇందాక మనం చెప్పుకున్నట్లుగా ఉదయమే లేచి, మనం షోడశోపచార పూజ చేసినట్లయితే



జరిగేటువంటి షోడశోపచార పూజ. ఇప్పుడు నేను చెప్పినటువంటిది. రెండవది ఇదీ చెయ్యాలి, అదీ చెయ్యాలి.

ఇక రెండోస్థాయి ఏమిటో ఆలోచిద్దాం. బాబా ఏం చెప్పారు? **"అన్ని జీవుల్లోనూ తానే ఉన్నాను"** అన్నారు. **"అన్ని రకాల జీవుల్లో, ఆ రూపాల్లో నేనే తిరుగుతూ ఉంటాను"** అని చెప్పారు. ఉదయం లేచినప్పటి నుండి మనం చూసేటువంటి జీవులందరి రూపంలోనూ బాబా ఉన్నారు అని మానసికంగా ఆవాహన చేస్తాం. రోడ్డు మీద పోతున్నాము. రకరకాల మంది వస్తూ వుంటారు, పోతూ వుంటారు జనం అంతా కూడానూ. అబ్బా, ఇన్ని రూపాల్లో ఉండేది కూడా బాబానే కదా అని. ప్రతి ఒక్కరిని చూసినప్పుడంతా వారిలో ఉండేటువంటి బాబాను మనం ఆవాహన చేస్తాం. 'బాబా' అనుకుంటాం. ఎంతమంది జీవుల్ని చూసినా, ఏ జీవిని చూసినా సరే **'బాబా'** అనుకుంటున్నాం. దాంట్లో ఉండేటువంటి జీవిని మనం ఆవాహన చేస్తూనే ఉన్నాం. ఆ తర్వాత మనం గుర్తుపెట్టుకోకపోయినా ఫర్వాలేదు.

**మనిషిని చూడగానే, మొట్టమొదట చూడగానే, ఒక్కసారి ఆ జీవిలో, ఆ రూపంలో బాబానే ఉన్నారు అనే విషయం గుర్తుపెట్టుకోవడం. అది నిజమైన ఆవాహన. సాయిని సకల జీవుల్లోనూ ఆవాహన చెయడం. ఇది అయిపోయింది. ధ్యానం... దీనినే మనం జాగ్రత్తగా గుర్తుపెట్టుకొని నిన్న మనం అనుకున్నట్టుగా "అంతా చేయించేది ఆయనేనూ" అని ఆయనకు పగ్గాలు అప్పగించడమనేది నిజమైన ధ్యానం అవుతుంది. ఎప్పుడైతే ఇన్ని రూపాల్లోనూ ఉండేటువంటి బాబాని గుర్తించామో ఇన్ని రూపాలతో మనం వ్యవహారం చేస్తున్నప్పటికి కూడానూ - మనం సాయి సన్నిధిలో ఉన్నట్లే అవుతుంది.** తర్వాత, నడుస్తూ ఉన్నాం... బాబా ఎక్కడ లేరు? **"సర్వత్రా నేనే ఉన్నాను"** అన్నారు. కాబట్టి నడిచేటువంటి ప్రతి నడకా కూడానూ మనం వేసే ప్రతి అడుగు కూడానూ బాబాకి ప్రదక్షిణ అవుతుంది అనే భావంతో నడవండి. **అప్పుడు మన నడక నడక కాకుండా పోతుంది. అది ప్రదక్షిణ అవుతుంది.** స్నానం చేస్తున్నాం. సర్వజీవుల్లోనూ ఆయనే ఉన్నారు. మనలో కూడా ఆయనే ఉన్నారు చైతన్యం రూపంలో. కాబట్టి మనం చెంబుతో నీళ్ళు పోసుకున్నప్పుడు, ఎవరికి అభిషేకమది? లోపలుండేటువంటి బాబాకు అభిషేకం అనే భావంతో చెంబుతో శరీరం మీద నీళ్ళు పోసుకోండి. **మనం స్నానం చేసినా సరే, అది బాబా అభిషేకమవుతుంది.**

**నైవేద్యం... ఇది బాబా ప్రధానంగా గుర్తుపెట్టుకోమని చెప్పినటువంటి ఒక విషయం.** ఆయన ఏమన్నారంటే. **"ఎవరైతే నాకు పెట్టకుండా ఏమీ తినరో వాళ్ళకు నేను బానిసను, వాళ్ళను రక్షించడానికి**



## పూజ్యశ్రీ బాబూజీ సత్సంగ భాషణం (5 జూలై, 1992–శిరిడీ)



సాయిభక్తులవడం అనేటువంటిది మన యొక్క సెలెక్షన్‌కాదు. మనయొక్క ఎంపిక కాదు. "బాబా తన భక్తులను తానే ఎన్నుకుంటాను" అని చెప్పారు. మనం ఏమనుకుంటాం? ఎప్పుడో బాబా ఫోటో చూసి, ఎవరో బాబా గురించి మనకు చెప్పి, ఏదో కష్టం వచ్చినందువల్ల ఆ కష్టంలో రకరకాల దేవుళ్ళకు మ్రొక్కుకుంటూ, ముక్కోటి దేవతల్లో ఒకరుగా ఈయన కూడా ఏదో మహిమగల దేవుడనుకొని, ఈయనకూ మ్రొక్కుకొని, ఆ కష్టం మనకు తీరి, దాంతో ఆయన మీద గురి కుదిరి, మళ్ళా రెండూ మూడుసార్లు అట్లాగే మనమేదో కోరుకోవడంతో ఆ కోరికా తీరి, మనకు ఆయన మీద ఇంకా ఇంకా భక్తి పెరిగి, దాని ద్వారా సాయి భక్తులమైనాము అని మనం అనుకుంటుంటాం. కానీ బాబా మాత్రం దాన్ని ఒప్పుకోరు. బాబా ఏమంటున్నారు? **"నా భక్తుణ్ణి నేనే ఎన్నుకుంటాను.** నా సంకల్పం లేకుండా ఎవరు కూడా శిరిడీకి రారు. నా భక్తులు కాలేరు" అని చెప్తున్నారాయన. ఎందుకు? ఆయన భక్తులను ఆయనే ఎందుకు ఎన్నుకుంటారు? అందరినీ ఎందుకు ఎన్నుకోరు? కొందరినే ఎందుకు ఎన్నుకోవాలి? ఆయనకేమన్నా పక్షపాతమా?... అనే ఒక ప్రశ్న మామూలుగా వస్తుంది. సర్వజగత్తుకి సద్గురువు అయినటువంటివాడు, కొంతమందిని మాత్రమే నా భక్తులు వీళ్ళు అని ఆయన ఎందుకు ఎన్నుకోవాలి? దీని వెనుక ఉండేటువంటి మూలసూత్రం ఏమిటి? అని ఆలోచిస్తే... దానికి ఆయనే చెప్పారు. మొట్టమొదట ఆయన చెప్పిందేమిటనంటే. **"నాకు, వాళ్ళకి ఉండేటువంటి ఋణానుబంధము"** అని. మనకు-బాబాకు ఉండేటువంటి ఋణానుబంధం వల్ల మనం బాబా భక్తులమవుతాం... ఆ ఋణానుబంధం నుంచి విముక్తులు కావడానికి, ఆయన మనలను ఈ సంసారబంధంలో నుంచి విముక్తులను చేస్తారు. ఇది దీని వెనుక ఉండేటువంటి సూత్రం. దాన్ని ఆయన ఇంకా ఎట్లా చెప్పారు? **"నాకు అల్లా కొంతమంది జీవులను అప్పజెప్పాడు. వాళ్ళను గురించినటువంటి విషయమంతా కూడా నేను అల్లాకు మళ్ళా లెక్క చెప్పుకోవాలి"** అన్నారు. కొంతమందిని అప్పజెప్పాడట. మనల్నందరినీ కూడానూ ఆయనకి అప్పజెప్పాడు అల్లా. ఆ భగవంతుడు మన యొక్క మంచి చెడ్డలు చూసుకుంటూ, మన యొక్క యోగక్షేమాలు విచారించుకుంటూ మనల్ని సద్గతి చేర్చి, గమ్యాన్ని చేర్చి, తరువాత ఇదిగో నీ అకౌంట్ నేను పూర్తి చేశానని చెప్పి, ఆ అకౌంటు ఆయనకు (అల్లాకి) అప్పజెప్పుకోవాలట. ఆయనవైపు నుంచి ఎలా ఉంటుంది. దీన్ని బట్టి చూసినట్లయితే? ఋణానుబంధం ఉన్నది కనుక. ఒకవేళ మనకెవరికైనా ఋణానుబంధం ఉందనుకోండి, మనమేం చేస్తాం? సాధ్యమైనంత వరకు ఆ ఋణాన్ని



తీర్చేసుకునేదాని కోసం ప్రయత్నం చేస్తాం. మనకు ఆయనకు కొద్దిగా ఋణానుబంధం ఉందనుకోండి ఒకవేళ పూర్వజన్మలో ఆయన రక్షణ లభించిందేమో. ఋణానుబంధం అనే పదం ఆయన ఉపయోగించేవారు కనుక. కాబట్టి తెలివైన సాయిభక్తుడు ఏమి చేస్తాడంటే ఇంకా ఇంకా ఋణానుబంధాన్ని పెంచుకునేదానికోసం ప్రయత్నం చేస్తాడు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఋణానుబంధాన్ని వదిలించేసుకోవాలని ఆయన చూస్తుంటే, మనమేం చేయాలి? ఇంకా ఇంకా ఋణాన్ని ముడిపెట్టుకోవాలి. ముడిపెట్టుకుంటే చాలు. ఇక మన బాధ్యత ఆయనదే అవుతుంది. **మరి ఈ ఋణానుబంధాన్ని తిరిగి, తిరిగి ముడిపెట్టుకోవడం ఎట్లా?** దీనికి మనం ప్రధానంగా చేయవలసినటువంటివి. **ఒకటి ఆయన చరిత్ర పారాయణ, రెండు మానసపూజ.** మనం మామూలుగా పారాయణ చేస్తూ వుంటాం. పారాయణ ఎట్లా చేయాలండీ అని చాలామంది ప్రశ్న. శిరిడీ వచ్చాము. ఎవరో అనుకుంటారు వారం రోజుల లోపల మనం ఈ పుస్తకాన్ని కంప్లీట్ చేయాలి. సాయిసచ్చరిత్రో లేకపోతే సాయిలీలామృతమో లేకపోతే ఇంకో పుస్తకమో, ఇంకో పుస్తకమో! ద్వారకామాయిలో కూర్చొని చేయాలనో, గురుస్థాన్‌లో కూర్చొని చేయాలనో, చావడిలో కూర్చొని చేయాలనో అనుకుంటారు.

ఈ రోజు గురువారం మొదలు పెట్టుకొని, అక్కడ పుస్తకాలలో కూడా వ్రాసుంటాయి. గురువారం పారాయణ, శుక్రవారం పారాయణ అని, అది పెట్టుకొని మనం ఆ రోజు పారాయణ కంప్లీట్ చేసుకుంటాం. అట్లా వ్రాయకపోతే మనమే ఏడు రోజులకి డివైడ్ చేసుకొని స్నానం, సంధ్య అంతా ప్రొద్దున్నే ముగించుకొని, బాబా ఫోటో ముందు కూర్చొని పుస్తకం తీసి మొదలుపెడతాం. మనం నిద్రలేచి అంతా అయ్యేటప్పటికి ఏ ఎనిమిదిన్నరో, తొమ్మిదో అవుతుంది. పదిగంటలకు ఆఫీస్‌కి వెళ్ళాలి. ఆ రోజు పారాయణ కంప్లీట్ చేసుకోవాలి. ఒక ఐదు పేజీలు చక్కగా సాగుతుంది. ఆరో పేజీకి వచ్చేటప్పటికి ఇంకా ఎన్ని పేజీలు ఉన్నాయని ఒకసారి దృష్టి పేజీ నెంబర్ మీదకు పోతుంది. ఇంకో రెండు పేజీలు తిరుగుతాయి. ఇంకా కాదు. ఆఫీసుకి టైమ్ అవుతుంది. లేట్‌గా పోతే ఆఫీసర్ తిడతాడు. అందుకని ఏమి చేస్తాం? ముందు వ్రేలు పెట్టుకుంటాం. నలభయ్యో పేజీ వరకు కావాలనుకోండి నలభయ్యో పేజీ దగ్గర వ్రేలు ఉంటుందన్నమాట. కొన్ని పేజీలు తిరగగానే ఇలా చూసుకుంటుంటాం, ఎన్ని పేజీలు కంప్లీట్ అయ్యాయి అని. మన దృష్టి ఎన్ని పేజీలయ్యాయి, అన్న దాని మీద ఉన్నది. ఎక్కడం లేదు బుర్రకి.

బాబా చరిత్ర నేను యాభైసార్లు పారాయణ చేశానండీ, నలభైసార్లు పారాయణ చేశానండి,





ఉండేటువంటి కుర్చీయో, సోఫానో ఏదో ఒకటి మనం వేస్తాం. ఆ తరువాత ఏం చేస్తాం? కూర్చోమని చెప్పి, కాఫీ కోసం వెంటనే లోపలికి వెళ్ళము. ఎవరన్నా పెద్ద వాళ్ళు వస్తే, మొట్టమొదట కాసేపు ఒక పది నిమిషాలు వాళ్ళ దగ్గర, వారి సన్నిధిలో కూర్చుంటాం. ఆ తరువాత, ఇప్పుడే వస్తాను అని చెప్పి లోపలికి పోతాం. అట్లాగే **ఆయన సన్నిధిలో అట్లా కూర్చోవడం ధ్యానం,** ఆ తరువాత వాళ్ళు చెప్పేటువంటి క్రమంలో ఏమున్నది? **"ధ్యానం సమర్పయామి"**. ఆ తరువాత **"మధుపర్కం సమర్పయామి"**. ఇప్పుడైతే మనము కాఫీలు, టీలు ఇస్తున్నాం. ఆ రోజుల్లోనైతే ఏదైనా తియ్యని పానీయం ఇచ్చేవాళ్ళు. **"మధుపర్కం" అనంటే తియ్యని పానీయం అని అర్థం.** ఇప్పుడు చాలామంది దృష్టిలో **'మధుపర్కాలు'** అంటే గుడ్డలు అని. పెళ్ళిళ్ళల్లో, వాటిల్లో కూడానూ మధుపర్కాలు పెట్టండి అని అంటే గుడ్డలు కట్టలు తీసుకురావాలన్నమాట. మధుపర్కము అని అంటే తియ్యని పానీయము అని అర్థము. అది ఇచ్చిన తరువాత కాసేపు మళ్ళా ఆయన దగ్గర ఆయన సన్నిధిలో కూర్చొని, బాబా స్నానం చేయటానికి వస్తారా అంటాం. స్నానం మనమే చేయిస్తాము. ఆ తరువాత మనం కఫ్నీ ఒకటిస్తాం. క్రొత్త గుడ్డ, తర్వాత భోజనం. అంటే **నైవేద్యం** సమర్పిస్తాం. అది అయిపోగానే. కాసేపు విశ్రాంతి తీసుకోండి బాబా అంటాం. ఇలా మనసులో మననం చేసుకుంటూ పోవడం. ఇది మనకు చూసేదానికి చాలా తేలికనిపిస్తుంది. ఏముంది ఇంతేకదా! ఇప్పుడు అనుకునేటువంటిది.

మనసులో మనం ఒక్కసారి సినిమాలాగా అనుకోవడం పెద్ద పనేమీ కాదని మనకు అనిపిస్తుంది. కానీ ఒక్కసారి చేసి చూస్తే దాంట్లో ఉండే కష్టం తెలుస్తుంది. మనసు మన మాట వినదు. మామూలుగా ఇప్పుడు నేను అంత వివరించి చెప్తేనే ఐదు, పది నిమిషాల్లో అయిపోయినటువంటిది. ఇది మనసులో మనం గాని ఊహించుకోవడం మొదలుపెడితే అరగంట కావచ్చు, ముక్కాలుగంట కావచ్చు, గంట కావచ్చు మొదట. కానీ చేస్తూ, చేస్తూ పోగా ఇది మన మనస్సు మీద అద్భుతమైనటువంటి అదుపు వచ్చే దానికోసం మనకు మంచి అవకాశమవుతుంది, మంచి సాధనవుతుంది. ఇది ఒక పద్ధతి. ఇది ఆంతర్యములో ఒక అరగంటలో అయిపోయేటువంటి షోడశోపచార పూజ.

కానీ బాబా చెప్పినదేమిటి? **జీవితంలో సాధన ఒక భాగం కావడం కాదు, జీవితమే సాధనలో భాగం కావాలి.** అంటే ఏమిటి? అన్నీ వదిలిపెట్టేసి వచ్చి బాబా ధ్యానంలోనే ఉండాలా అండీ అని అడగవచ్చు. అది సాయి పద్ధతికాదు. అది బాబా పద్ధతికాదు. **మనం ఏమి చేస్తున్నా అది బాబా పూజ కావాలి. ఆయన షోడశోపచార పూజకావాలి.** మరి ఎట్లా ఇది చెయ్యడం? ఇది ఒక స్థాయిలో



అని చెప్తూ. మనం అక్షింతలలో, లేకపోతే పూలో పెట్టుకొని, ఆయన ఫోటో ముందు కూర్చొని వాటిని అలా షూట్ చేస్తూ ఉంటాము. ఇదీ మన దృష్టిలో షోడశోపచార పూజంటే. కానీ ఇది కాదు మనవాళ్ళు పెట్టినటువంటిది. **పూలు పట్టుకొని నైవేద్యం సమర్పయామి అంటే? మనల్ని మనం మోసం చేసుకుంటున్నామా, ఆయన్ని మోసం చేస్తున్నామా?** ఎవర్ని మోసం చేస్తున్నాము? కాబట్టి దీని యొక్క అర్థం ఏమిటి? ఎందుకు పెట్టారు ఇది? అంటే... ఇందాక పారాయణకు రెండు రకాల స్థాయిలు ఎట్లాగైతే ఉన్నాయో ఈ షోడశోపచార పూజకు కూడా రెండు రకాల స్థాయిలున్నాయి.

దీన్ని ఇట్లా చెయ్యమని వాళ్ళు చెప్పలేదు. **మానసికంగా చెయ్యమన్నారు.** దాంట్లో "ఆర్డర్లో" ఉండేటువంటి రహస్యం ఏమిటనంటే... బాబా మనింటికి వచ్చారనుకుందాం, ఊహిద్దాం, బాబా ఒక రోజున మనింటికి వచ్చారు. ఒరేయ్, నేను రేప్పొద్దున్న మీ ఇంటికి 9 గంటలకు వస్తానని చెప్పి ఆయన వచ్చారు. మనం ఎట్లా రియాక్ట్ అవుతాం? వెయిట్ చేస్తూ ఉంటాము గేటు దగ్గర. ఆయన రాగానే **"రండి బాబా, రండి, రండి..."** అని లోపలికి తీసుకువెళతాం. ఆ పిలవడాన్నే **'ఆవాహయామి'** అన్నారు. తర్వాత, పెద్దవాళ్ళు, మహాత్ములు ఎవరన్నా వచ్చినప్పుడు మొట్టమొదట ఏం చేస్తామంటే... **పాదాలు కడుగుతాం.** అంటే వాళ్ళ పాదాలకు ఉండేటువంటి మట్టి అంతా తీసేసి ఆ అపవిత్రాన్నంతా తీసేసి లోపలికి వచ్చి పవిత్రం చెయ్యమనికాదు. వాళ్ళ పాదధూళిని మొత్తం కడిగేసి, నెత్తిమీద చల్లుకొని, త్రాగడానికి. అందుకు పాదాలు కడిగేది. **"పాద్యం సమర్పయామి".** తరువాత **"అర్ఘ్యం సమర్పయామి"** బాబా లోపలికి రాగానే... మామూలుగా మనం 40 లేదా 60 వోల్ట్స్ బల్బు వేసుకొని ఉంటే, పెద్దవాళ్ళు ఎవరన్నా వచ్చినప్పుడు ఏం చేస్తాం? ఇంట్లో ఉండే నాలుగు రకాల దీపాలన్నీ వేస్తాం. అదీగాక బాబాకు దీపాలంటే చాలా ఇష్టం. భోజనం కోసం ఎట్లాగైతే ఆయన భిక్ష చేశారో, మళ్ళా దీపాలు వెలిగించడాని కోసంగా అట్లాగే భిక్ష చేశారు. శిరిడీలో ఆయన చేసినటువంటి మొట్టమొదటి లీల కూడా ఏమిటనంటే, దీపాలే. ఎప్పుడూ మసీదు నిండా దీపాలు పెట్టి వుంచేవారట. **చీకట్లో ఉండటం ఆయనకు ఇష్టంలేదు. చీకటి అనే అజ్ఞానంలో ఆయన ఉండటం ఇష్టం లేదు. మనల్ని ఉంచడమూ ఇష్టం లేదు.** ఆయనకు ఎప్పుడూ వెలుగు ఉండాలి. ఎన్ని దీపాలు పెడితే అన్ని దీపాలు ఉండాలి. కాబట్టి బాబా వస్తున్నారు అని తెలియగానే ఏం చేస్తాం? మనింట్లో 60 వోల్ట్సే ఉన్నా కూడా నానా రకాల దీపాలు పెట్టుకుంటాం. బాబా రాగానే దీపాలన్నీ వెలిగిస్తాం. **"దీపం దర్శయామి". "ఆసనం సమర్పయామి"** రండి బాబా కూర్చోండి అని చెప్పి, మన ఇంట్లో





అనేటువంటి వాళ్ళు నా దగ్గరకు చాలామంది వచ్చారు. నేను ఏదో మాట్లాడుతూ మాట్లాడుతూ బాబా యొక్క లీలల గురించి చెబుతుంటే చాలా క్రొత్తగా వింటున్నారు నేను అప్పుడే చెపుతున్నట్లుగా. ఏమిటండీ మరి చరిత్ర పారాయణ చేశారంటున్నారు. ఈ సంఘటన చరిత్రలో ఉన్నదే అని అంటే... "ఉన్నదా సార్? సరిగ్గా అదే నేను మర్చిపోయాను సార్" అంటారు. నలభైసార్లు–ఒక్కసారి కూడా కాదు వాళ్ళు పారాయణ చేసింది. మరి ఎందుకు ఎక్కడం లేదు? పారాయణను ఒక తంతుగా భావించుకొని దాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పూర్తి చేసుకోవాలి అనేటువంటి ప్రయత్నం చేస్తాం కనుక అది మన బుర్రకెక్కదు. టెన్త్‌క్లాసో, ఇంటర్మీడియటో చదివేటువంటి పిల్లవాడున్నాడు, వాడికి ఒక పదిహేను పాఠాలో, ఇరవై పాఠాలో ఉంటాయి, ఆ ఇరవై పాఠాల్లో ఒక ఇరవైలైన్ల Essay and Notes, దాని Synopsis, and Summary. అదే Summaryలో నుంచి మళ్ళా ఐదారు ప్రశ్నలు ఉంటాయి. ఒక విధంగా చెప్పాలంటే... Essay ఒక్కటి కంఠతా పెట్టుకుంటే చాలు. ఆ ఉండేటువంటి 5,6 ప్రశ్నలకు కూడానూ దాంట్లోనే Paragraph Earmarks పెట్టుకొని అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పేటట్లుగా కూడా తయారు చేసి పెట్టారు. అతను అదొక్కటి కంఠతా పెట్టుకుంటే చాలు. వీడు పరీక్షకి కూర్చుంటాడు. ఒక్క లైన్ మొట్టమొదట... మామూలుగా పోయెట్రీలో షేక్‌స్పియర్ తప్పనిసరిగా ఉంటుంది. షేక్‌స్పియర్, షేక్‌స్పియర్, షేక్‌స్పియర్ అంటుంటాడు. ఈజ్ ఎ, ఈజ్ ఎ, ఈజ్ ఎ గ్రేట్ గ్రేట్ గ్రేట్ అని షేక్‌స్పియర్ ఈజ్ ఎ గ్రేట్ డ్రమటిస్ట్ అనే దాని గురించి వాడు చదువుతుంటాడన్నమాట అదే పనిగా, ఇంతా చేసి, మళ్ళా మొట్టమొదట సెంటెన్స్ స్టార్ట్ చేసుకునేసరికి షేక్‌స్పియర్ అనగానే బ్లాంక్. వాడి బుర్రలో ఏమీ ఉండదు. Shakespeare is a Great Dramatist అంటే నాటకకర్త, గొప్ప నాటకకర్త అనేటువంటి ఒక చిన్న విషయాన్ని వాడు ఎందుకు గుర్తుపెట్టుకోలేకపోతున్నాడు? సరే, ఇంతా కష్టపడి ఆఖరకు ఎట్లాగో ముక్కు బిగువన గుర్తుపెట్టుకున్నాడు, ఇంతా చేసి పరీక్షకి కూర్చోగానే, మొట్టమొదటి లైన్ వ్రాయగానే వాడు చదివిన ఆ Essay రెండు లైన్లు వ్రాయగానే, మూడోలైన్‌కి బ్లాంక్ అయిపోతోంది. మర్చిపోతున్నాడు. సరే, అప్పుడెలాగో గుర్తుపెట్టుకున్నాడు. పరీక్ష అయిపోయి బయటకు రాగానే మళ్ళా ఆ ప్రశ్న అడిగితే, "నిన్న పరీక్ష కోసం చదివాను, అంతా వదిలేశాను, అంతే... నన్ను ఇంకేమీ అడగకండి" అంటాడు. అంటే ఏమిటి? పళ్ళ బిగువన, లోపల కడుపులో పెట్టుకొని అక్కడ ఎగ్జామినేషన్ హాల్లోకి వెళ్ళి కక్కేసి వస్తాడన్నమాట. మనకు కక్కు దేనికి వస్తుంది? శరీరానికి అవసరం లేకుండా విషప్రాయంగా



ఉండేటువంటి ఆహారం ఏదన్నా తింటే అది బయటకు వస్తుంది. జీర్ణం కానటువంటి ఆహారం వాంతి రూపంలో బయకు వస్తుంది. అట్లా వీడికి ఈ లెసన్, ఈ సమ్మరీ కూడా ఏమీ జీర్ణం కాలేదు. అది లోపల విషప్రాయమై ఉంది. కాబట్టి బిగపట్టుకొని, ఎగ్జామినేషన్ హాల్లో కక్కి, 'హమ్మా' అనుకుంటున్నాడు. ఆ పిల్లవాడికి ఇరవైలైన్ల ఆ పాఠం ఎట్లాగైతే గుర్తుండటంలేదో, పారాయణ చేసేటువంటి సాయిభక్తులలో ఎక్కువమందికి చరిత్ర బుర్రకెక్కడంలేదు. చరిత్ర సారాంశం బుర్రకెక్కడంలేదు. ఎందుకని? పిల్లవాడికి ఎందుకు జ్ఞాపకం రావడం లేదనంటే గుర్తుపెట్టుకోవాలనే ప్రయత్నం చేయడం వల్ల ఇది జ్ఞాపకం పెట్టుకోవాలి అనే ప్రయత్నం చేయడం వల్ల వాడు మర్చిపోతున్నాడు. అదేమిటండీ, భలే చెప్తారే మీరు జ్ఞాపకం పెట్టుకోవాలని చదవకపోతే మరి ఇంకా ఎట్లా చదవాలి? పరీక్ష చదివేవాళ్ళంతా అట్లాగే కదా చదువుతారు.

జ్ఞాపకం పెట్టుకోవాలి అని చదవకపోతే జ్ఞాపకం ఎట్లా ఉంటుంది? అనే ప్రశ్న వెయ్యవచ్చు. ఈ జ్ఞాపకం లేకుండా ఉండే పిల్లవాడేమనుకుంటుంటాడు. నేను చాలా మొద్దునండి. నాకు అసలు జ్ఞాపకశక్తే లేదండి అంటాడు. కొంతమంది నా దగ్గరకు మెడిసిన్ కోసం కూడా వస్తుంటారు. నాకసలు బొత్తిగా ఏమీ జ్ఞాపకం ఉండదు సార్, జ్ఞాపకానికేమన్నా మందిస్తారా? అని. వాడికి నిజంగా జ్ఞాపకశక్తి లోపమా అనంటే, అలా అనడానికి లేదు. పది సంవత్సరాల క్రితం చూసినటువంటి సినిమా కథ చెప్పగలడు. ఏ పాట ఏ సినిమాలోదో చెప్పగలడు. ఆ పాట ఎవరెవరు, ఏ ఏ నటీనటులు పాడారో చెప్పగలడు. ఆ పాట ఎవరు వ్రాశారో చెప్పగలడు. ఇన్ని విషయాలు జ్ఞాపకం పెట్టుకోగలడు. మరి ఈ చిన్న విషయాన్ని ఎందుకు గుర్తుపెట్టుకోలేకపోతున్నాడు? వాడికి జ్ఞాపకశక్తి లోపమా అనంటే జ్ఞాపకశక్తి లోపం కాదు. సినిమా చూసేటపుడు వాడేమన్నా గుర్తుపెట్టుకోవాలని చెప్పి గుర్తు పెట్టుకుంటున్నాడా? మరి గుర్తుపెట్టుకోవాలని చదివితేగానీ గుర్తుండదనడానికి, మరి ఆ సూత్రం వర్తించదే? ఒక నవల చదువుతున్నాం, నవలలో ఉండేటువంటి పాత్రలంతా మనకు జ్ఞాపకముంటున్నాయి. నవలను ఎవరైనా సరే అది గుర్తు పెట్టుకోవాలని చదువుతారా? అలా చదివితే అది నవల కాదు. కాబట్టి, బుర్రకెక్కించుకోవాలి. దీంట్లో నుంచి మనమేదో ఫలితాన్ని పొందాలి. లేకపోతే ఈ పారాయణ అట్లాగానీ కంప్లీట్ చేసినట్లయితే ఏదో ఒక లీల మనకు జరుగుతుంది. ఒక మహత్యం జరుగుతుంది. ఒక కష్టం తీరుతుంది. అనేటువంటి అభిప్రాయం ఉంది–పరీక్ష పాసవ్వడంలాగా! పరీక్షకు చదివినట్టే చదువుతాడు పారాయణ. నవల చదివినట్లుగా చదవడు. అందుకని ఇది బుర్రకెక్కడం లేదు. కాబట్టి **గుర్తుండాలంటే ఎట్లా చదవాలి? నవల**





ఏర్పడుతుంది.

చదివేకొద్దీ, చదివేకొద్దీ, చదివేకొద్దీ... ఆయన చర్యలతో, ఆయనతో సన్నిహితంగా ఉండేటువంటి భక్తుల స్థానంలో మనం ఉండి ఊహించుకోవడం ద్వారా ఏమవుతుంది? ఆ భక్తులకు, ఆయనకూ ఉండేటువంటి సాన్నిహిత్యం, అంతకు మించినటువంటి సాన్నిహిత్యం కూడా మనకు పెరుగుతూ పోతుంది మనస్సులో. **ఆయన్ని ఆయనగా ప్రేమించడం మనకు చేతనవుతుంది.**

ఇంకా ఇంకా పారాయణ చేసుకుంటూ పోగా, పోగా, పోగా... బాబా ఏమన్నారు? **"నా సంకల్పం లేకుండా ఆకైనా కదలదు"** అన్నారు. ఆయన చరిత్రంటే ఏమిటి? ఆయన యొక్క చర్య. మామూలుగా మనమేమనుకుంటాం? ఆయన ఎప్పుడు లేచేవారు. ధుని ముందు ఎట్లా కూర్చునేవారు. అప్పుడు ఏ మంత్రము చదివేవారు. భిక్షకు ఎట్లా పోయేవారు. పోతే ఏ ఇంటి ముందు ఎట్లా పిలిచేవారు. ఏ ఏ భక్తుడితో ఎట్లా మాట్లాడారు... ఇవే మనం చరిత్ర అనుకుంటాం. కానీ ఆయన ఏమంటున్నారు? **ఇదే కాదు నా చర్య. సకల సృష్టిలో ఏ కదలికైనా సరే, నా చర్యేనూ** అని అంటున్నారు. **మనం చేసేటువంటి ఈ పారాయణ ఎక్కడికి దారి తీస్తుందనంటే ఆయన యొక్క నిజమైన చర్యను చూడటం స్టార్ట్ అవుతుంది. అట్లా దారిలో పోతుంటే ఆకు కదిలితే బాబా యొక్క చర్యే, కనురెప్ప పడితే బాబా యొక్క చర్యే. గాలికి ఈ కర్టెన్ ఇలా కదిలితే బాబా యొక్క చర్యే. ఇక బాబా చరిత్రకానిది ఏమిటి? ఆయన చరిత్ర పారాయణ కానిదేమిటి? ఈ పారాయణ మనలను ఆ పారాయణకు తీసుకుపోవాలి. ఇది పారాయణ యొక్క గమ్యం.**

లక్ష్యం ఏమిటి? ఉపయోగం ఏమిటి? ప్రయోజనం ఏమిటి? అనంటే ఆ పారాయణ బాబా దగ్గరకు తీసుకుపోవడం. సృష్టిలోని ప్రతి కదలికా సాయి స్వరూపంగా, సాయి యొక్క చర్యగా మనకు గోచరించాలి. అది ఇప్పుడు వీలుపడకపోవచ్చు. ఎప్పటికైనా వీలుపడి తీరాలి. **అట్లా చేసేటువంటిదే నిజమైన పారాయణ.** కాబట్టి పారాయణ ఒక్కటి గట్టిగా, జాగ్రత్తగా, సరిగ్గా చేస్తే మనం ఆ స్థితికి పోగలం. దాని ద్వారా ఆయనతో ఋణానుబంధమూ పెంచుకోగలం. మనం పోలేకపోయినా ఋణానుబంధం పెంచుకుంటున్నాము గనుక ఆయనే తీసుకెళతారు.

**మానసపూజ :** మామూలుగా మానసపూజంటే మనమేమనుకుంటాం? మామూలుగా ఈ పూజావిధానం పుస్తకాలలో ఉంటాయి. షోడశోపచార పూజ అని, ఆవాహయామి, అర్ఘ్యం సమర్పయామి, పాద్యం సమర్పయామి, ధ్యానం సమర్పయామి, అది సమర్పయామి, ఇది సమర్పయామి



ఒక ఉత్తరమన్నా వ్రాయలండోయ్. లేకపోతే నేను ఒప్పుకోను అని అంటారు. నువ్వు కూడా జవాబు వ్రాయాలంటారు. ఇద్దరూ ప్రమాణాలు తీసుకుంటారు. వెళ్ళిపోతారు. వారం తరువాత వ్రాస్తారు ఉత్తరం. ఆ తరువాత రెండు వారాలవుతుంది. ఆ తరువాత మూడు వారాలవుతుంది. ఆ తరువాత నాలుగు వారాలవుతుంది. తర్వాత అసలు ఉత్తరమే ఉండదు. దానికి వాళ్ళూ బాధపడరు. వీళ్ళూ బాధపడరు. ఎందుకని? వీడు క్రొత్త ఊరికి పోయేటప్పటికి, ఇటువంటి పరిచయాలు అక్కడ కొత్తవి ఏర్పడతాయి. వీడు ఖాళీ చేసిన ఇంట్లో ఇంకెవరో వచ్చి చేరతారు. వాళ్ళతో వీళ్ళకి పరిచయం ఏర్పడుతుంది. వీళ్ళూ మర్చిపోతారు. వాళ్ళూ మర్చిపోతారు. అసలు ఆ ప్రమాణం కూడా జ్ఞాపకం ఉండదు. **ఇద్దరి మధ్యన అంతటి మమకారం, అంత అటాచ్‌మెంట్ ఏర్పడటానికి ఏది కారణం అవుతుందంటే సన్నిహిత సాన్నిహిత్యం.** ఇద్దరూ కలసిమెలసి ఉండటం మరి బాబాతో కలసిమెలసి ఉండటం మనకు ఎట్లా వీలుపడుతుంది?

ఏ వ్యక్తితోనన్నా కలసిమెలసి ఉండటం అంటే ఉద్దేశ్యం ఏమిటనంటే. వాళ్ళ యొక్క చర్యలు మన యొక్క చర్యలు తెలిసి ఉండటం. "ఏమయ్యా అంత క్లోజ్ అయిపోయాడే మీకు అంతకు ముందు నిన్నటిదాకా అట్లా ఉన్నావే"? అనంటే... అంతకుముందు నాకు తెలియదండీ ఆయన సంగతి. ఇప్పుడు నాకు తెలుసు అంటాం. ఆయన సంగతి మనకు బాగా తెలియడమంటే ఏమిటంటే... ఆయన చర్యలు ఏమిటి? ఆ చర్యల యొక్క వెనుక ఆంతర్యం ఏమిటి? వాటి మోటివేషన్స్ ఏమిటి? వీటి పట్ల మనకు ఉండేటువంటి అవగాహన. మన పరిచయం ఏమిటి అనంటే మనం చేసే పనులు, వాళ్ళు చేసే పనులు, కలసిమెలసి దాన్ని గురించిన ఆలోచన. నిన్న ఇట్లా అన్నాడే, దీని యొక్క అర్థం ఏమైవుంటుంది అని ఆలోచిస్తాము. మొదట అంత పరిచయం లేనప్పుడు, ఆ తరువాత దాని ఆంతర్యం తెలిసిన తరువాత పాపం ఇందుకన్నాడా, సరే నేను అపార్థం చేసుకున్నాను అనుకుంటాం. పోయేకొద్దీ, పోయేకొద్దీ ఒకరినొకరు అర్థం చేసుకుంటారు వాళ్ళ చర్యల ద్వారా. మనిషిని చూడగానే అర్థం చేసుకోలేడుగా. ఎదురుగా మనిషిని ఇట్లా కూర్చోబెట్టుకొని, వీడు ఇక్కడ కూర్చొని ఒకరినొకరు చూసుకుంటున్నారనుకోండి, అర్థమవుతాడా? ఇప్పుడే ఏమి అర్థమవుతుందయ్యా! నాలుగు రోజులు చూద్దాం. కానివ్వండి. నాలుగు విషయాలు వచ్చేటప్పటికి వ్యవహారం ఎట్లా చేస్తాడో తెలిస్తే అర్థమవుతుంది అనంటాం. **కాబట్టి వ్యక్తి అర్థం కావడానికి వెనుక ఏది మూలం అనంటే వ్యక్తి యొక్క చర్య.** ఇదే చరిత్ర అంటే. కాబట్టి బాబాతో మనకు సాన్నిహిత్యం ఏర్పడాలంటే భౌతికంగా ఆయన లేరు గనుక ఆయన చరిత్ర రూపంలోనే మనకు ఆయనతో సాన్నిహిత్యం





**చదివినట్టు చదవాలి.** పరీక్షకి పాఠం చదివినట్టు చదవకూడదు. అందుకనే నేను **"పారాయణ"** అన్నాను. నవల ఎందుకు జ్ఞాపకం వస్తుందనంటే... కరెక్ట్‌గా చెప్పాలంటే, నవలను వాడు పారాయణ చేశాడు. మనకు ఇప్పుడు బాబాచరిత్ర, గురుచరిత్ర ఇటువంటి వాటిని పారాయణ చెయ్యడం అలవాటయ్యి, నవలను పారాయణ చెయ్యడమేమిటి అని మనకు నవ్వు రావచ్చు. **పరాయణత్వంతో చేసేటువంటిది 'పారాయణ'.** ఆ పదానికి అర్థం ఏమిటనంటే **తన్మయమవ్వాలి, లీనమవ్వాలి.** నవల చదివేటప్పుడు వాడు తన ఉనికిని మర్చిపోతున్నాడు. ఆ కథలో లీనమవుతున్నాడు. ఆ పాత్రలతో కలిసి జీవిస్తున్నాడు. ఆ తన్మయత్వం ఎక్కడైతే ఉన్నదో అది పారాయణవుతుంది. అటువంటి తన్మయత్వంతోనే మనం బాబా చరిత్ర పారాయణ చేయాలి.

**మరి అంత తన్మయత్వం ఎట్లా వస్తుంది మనకు?** నవలంటే ఆసక్తిగా వుంది. మరి బాబా చరిత్ర అంత ఆసక్తిగా ఉండదే అనంటే. అదొక పారాయణ క్రింద, ఒక తంతు క్రింద మనం పెట్టుకున్నాం కనుక ఆసక్తిగా ఉండదుగానీ, ఒకసారి ఆలోచిస్తే అంతకంటే ఆసక్తికరమైనటువంటి విషయం ఇంకొకటి ఉండదు. ఎట్లాగా? మొత్తం చరిత్రంతా ఏమిటి? ఆయన భక్తుల్ని ఆయన ఎట్లా ఎట్లా రక్షించారు? ఎవరైతే ఆయనను ఆశ్రయించారో, ఆయనకు దణ్ణంపెట్టారో వాళ్ళ యొక్క కష్టాలు ఆయన తీరుస్తున్నారు. ఎందుకు తీరుస్తున్నారు? ఎవరైనా ఆలోచించారా! చరిత్ర పారాయణ చేసేటప్పుడు? ఏం, నమస్కారాల కోసం ఆయనేమన్నా దేబిరించుకు పోతున్నాడా? వెంపర్లాడుతున్నాడా? లేదా మనం పెట్టే నైవేద్యాల కోసంగా ఏమన్నా తపించిపోతున్నాడా? ఏమిటి కారణం? ఎందుకు **మనం చెయ్యెత్తి "బాబా" అని నమస్కారం చేస్తే ఆయనెందుకు రక్షిస్తున్నారు? "మీరడిగినవన్నీ నేను ఇస్తూనే ఉంటాను"** అని ఎందుకు చెప్పారు? **"నేను నీ బానిసను"** అని ఆయన ఎందుకన్నారు? **"నిన్ను రక్షించడానికి నా తలనైనా ఇస్తాను"** అని ఎందుకన్నారు? ఏమిటి బదనాయం ఆయనకి? మరి మన నమస్కారాల కోసం మాత్రమే సంప్రీతుడయ్యేటువంటి వాడైతే ఆయన సద్గురువు ఎట్లా అవుతారు? భగవత్స్వరూపుడు ఎట్లా అవుతారు? కాబట్టి అది కాదు. మరి ఇంకేమిటి? ఒక ప్రశ్న వేసుకోండి. ఈ ప్రశ్నకి సమాధానాన్ని ఆయన చరిత్రలో వెతుక్కోండి.

నిన్న ఒక సంఘటన చెప్పాను, ఒక లీల చెప్పాను. ఎవరో వచ్చి బాబాను ఏదో ప్రశ్న వేస్తే, బాబా అతన్ని ఒక పురాణకథ వినమంటే, వీడు వెళ్ళగానే అక్కడ చదివే పురాణంలో, ఆ సత్సంగంలో వీడి ప్రశ్నకు సమాధానం దొరికినటువంటి సంఘటన మనం నిన్న చదివాం. దానికి వివరణ కూడా నిన్న చెప్పాను. మామూలుగా చదువుకుంటూపోతే దానికేమీ విశేషం లేదు. శ్రద్ధగా చదివితే దాంట్లో



అంత విశేషమున్నది. సరే ఇవన్నీ జరిగాయి బాగానే ఉంది. ఈ లీలలు, ఈ అనుభవాలు ఎవరెవరికో భక్తులకు వచ్చినటువంటి అనుభవాలు. అవి చదువుకోవడం వల్ల నాకేం ఒరుగుతుంది? ఇది నా అనుభవం కాదు కదా? అనుకోవచ్చు. కాబట్టి మనం కొద్దిగా తెలివిగా చేసినట్లయితే, ఏంచెయ్యాలి? ఒక్కరవ్వ ఇమాజినేషన్, కల్పనాశక్తిని ఉపయోగించి ఊహించగలిగితే, ఆ భక్తుడి స్థానంలోగానీ మనం ఉన్నట్లయితే, అదే లీలగానీ జరిగితే, ఆ భక్తునిలో ఎటువంటి మార్పు వచ్చిందో... అటువంటి మార్పు మనలో కూడా వస్తుందా? ఎటువంటి మార్పు వస్తుందో చూద్దాం. ఒకవేళ ఏదైనా మార్పు వస్తే ఆ భక్తుడి స్థానంలో మనం ఉండి ఆ లీలను అనుభవిద్దాం. అప్పుడు ఆ లీల జరిగినప్పుడు ఆ భక్తుడికి ఎటువంటి ఫలితమైతే వచ్చిందో అటువంటి ఫలితంలో కొంత భాగమైనా మనకు వస్తుంది. ఇది రెండవది. ఇటువంటి పద్ధతులన్నీ పెట్టుకొని మనం చరిత్ర మొదలు పెట్టామంటే, అది ఎంత ఆసక్తిగా ఉంటుంది? నవల చదివేటప్పుడు మనం టైమ్ పెట్టుకొని, వ్యాసపీఠం వేసుకొని కూర్చొని చదువుతామా? వీపునొప్పి పుడితే పడుకొని చదువుతాము. నడుస్తూ చదువుతాము. భోజనానికి టైమ్ అవుతుందనంటే... అబ్బా, ఉండు కాసేపాగి, ఒక గంటాగి వస్తా. మంచి థ్రిల్లింగ్‌గా ఉంది అని అంటాం. ఎంతైనా సరే వదలాలి అని బుద్ధిపుట్టదు. ఎందుకని? లోపల ఆసక్తి ఉన్నది కనుక. దానికి నియమం లేదు, ఎట్లా కూర్చోవాలి, ఏ రకంగా మనం ఉండాలి, స్నానం చెయ్యాలా? చెయ్యకూడదా? భోంచెయ్యాలా, చేయకూడదా?.... ఇటువంటి నియమాలేవీ ఎట్లాగైతే నవలకు లేవో, అట్లాగే సాయిచరిత్ర పారాయణకు కూడా నియమాలు లేవు. ఉండే నియమాలు ఏమిటనంటే, ఇవే ఆ జిజ్ఞాస, ఆ జిజ్ఞాసను వృద్ధి చేసేటువంటి సూత్రాలు. వీటిలో మనం వేసుకున్న ప్రశ్నలకి సమాధానాలు వెతుక్కుందాం జిజ్ఞాసతో. ఏమిటి? ఏమిటి? ఏమిటి? ఇట్లా చదివినట్లయితే ఒక్కసారి చదివితే చాలు, వాడిక మర్చిపోలేడు. సమాధానం దొరకలేదు కాబట్టి ఇంకోసారి చదువుతాం. అది రెండవసారి పారాయణ అవుతుంది. రెండుసార్లు చెయ్యడం కాదది. ఒకే సమాధానం కోసం దొరికేదాకా, దొరికేదాకా చదవడం. సమాధానాలు దొరికాయంటే మనస్సు సమాధానపడుతుంది. ఇప్పటికీ మనకు సమాధానంలేదు. **సమాధానం అంటే 'శాంతి'. సమాధానం అనే పదానికి అర్థం శాంతి.** ఈ శాంతి మనకు అక్కడ దొరుకుతుంది. ఇదీ పారాయణ ఎట్లా చేయాలి అనే దానికి సమాధానం! దీంట్లో బాబాతో ఋణానుబంధాన్ని పెంచుకోవడం ఎట్లా అనేదానికి పారాయణ ఎట్లా ముడిపడింది? ఇది ఆలోచిద్దాం.

మనమా బాబాను చూడలేదు. **మనకు బాబా మీద భక్తి ఎందుకు కలుగుతోంది? మన స్వార్థం వల్ల కలుగుతోంది.** మనం గాని దణ్ణం పెడితే ఆయనేదో మనలను కాపాడతారు, ఆయన మహత్యం చూపించి, మనకేదో వరాలిస్తారు, మనలనేదో రక్షిస్తారు అనేటువంటి స్వార్థం వల్ల మాత్రమే కలుగుతుంది. **ఎప్పుడైతే మనకు స్వార్థం ఉన్నదో ఎదుటివాడి యొక్క నిస్వార్థతను కూడా మనం శంకిస్తాం.** ఈయనలో కూడా ఏమైనా స్వార్థం ఉంటుందేమో అని. ఎందుకని? ఆయన సంగతి మనకు తెలియదు. కనుక, తెలిస్తే ఎట్లా ఉంటుంది అనేది వేరే విషయం. కానీ మొట్టమొదట ఆయన స్వార్థపరుడైనా, నిస్వార్థపరుడైనా ఆయన పట్ల మాత్రం మనకు మొదట మమకారం, ప్రేమ ఉండే అవకాశం లేదు. ఆయనతో అటాచ్‌మెంట్ లేదు. మంచి అటాచ్‌మెంట్ ఉండే ఫ్రెండ్స్ ఇద్దరు శిరిడీకి బయలుదేరారు. ఒకడికి ఈ రోజు వీలుపడలేదు అనుకోండి. వాడి కోసం ఇంకొకడు ఆగిపోతాడు. ఎందుకని? ఆ ఇద్దరి మధ్య ఉండే అటాచ్‌మెంట్ అటువంటిది. అది వీడి స్వంత పనికాకుండా, వాడి కోసమే కావచ్చు గాక! **ఒకరి కోసం ఒకరు త్యాగం చేసుకొనేటువంటి స్థితి ఎప్పుడు వస్తుంది అనంటే ఇద్దరి వ్యక్తుల మధ్య ఉండేటువంటి అటాచ్‌మెంట్ వల్ల వస్తుంది. మమకారం వల్ల వస్తుంది. ప్రేమ వల్ల వస్తుంది!** ఈ ప్రేమ మనకు బాబా పట్ల ఎట్లా ఏర్పడుతుంది? ఏర్పడటానికి అవకాశం ఏమున్నది గనక? ఆయనతో మనం ఎప్పుడూ ఉండలేదు. ఆయన మనకు తెలీదు. ఆయన్నెప్పుడూ మనం చూడనూ చూడలేదు. ఆయన మనకు క్రొత్తవ్యక్తి, క్రొత్తరూపం. ఏదో ఉద్యోగరీత్యా ఎవరో ఒక ఊరికి బదిలీ అయ్యారు. ఆఫీసులో ఉండే కొలీగ్ కానివ్వండి, ఇంటి ప్రక్కన ఉండేవాళ్లు గానీ చాలా క్రొత్తవాళ్ళు, మొదట క్రొత్తకొత్తగా వీళ్ళెవరని పాపం వాళ్ళు, వాళ్ళెవరని వీళ్ళు, క్రొత్తగా ఇంట్లోకి ఎవరో వచ్చారని చూసుకుంటూ ఉంటారు బెరుకు బెరుకుగా, ఎవరూ మాట్లాడుకోరు. రెండోరోజు నెమ్మదిగా వచ్చి, ఎక్కడ నుంచి వచ్చారండి అని అడుగుతారు. మేము ఫలానా దగ్గరనుంచండి అని వీళ్ళు చెబుతారు. ఇట్లా నెమ్మదిగా మాటా–మాటా కొద్దికొద్దిగా పెరుగుతూ పోతుంది. అట్లా రెండు, మూడు సంవత్సరాలయ్యేటప్పటికి ఏమవుతుంది? వీళ్ళిద్దరి మధ్య విడదీయరాని బంధం ఏర్పడిపోతుంది. సినిమాకుపోతే కలసిపోతారు. ఊరికిపోతే కలసిపోతారు. ఎక్కడికిపోయినా కలసిపోవడన్నమాట. వాళ్ళొచ్చి వీళ్లకు ఇవ్వడం, వీళ్ళకేదైనా కష్టం వస్తే వాళ్ళు ఆదుకోవడం. ఎంత మమకారం ఏర్పడిపోతుందనంటే మళ్ళా వీళ్ళలో ఎవరో ఒకరికిగానీ మళ్ళీ బదిలీ వచ్చిందనంటే "అబ్బా, ఎట్లాగండి, మీ కోసం క్యాన్సిల్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తామండి'' అనుకొని, క్యాన్సిల్ చేసుకోవడానికి ప్రయత్నం చేసి, అది వీలుపడకపోయేటప్పటికి ఇక ఒకరికొకరు ప్రమాణాలు తీసుకుంటారు. వెళ్ళిన తరువాత వారానికి

